


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 77 | కర్నూలు | గురువారం 10 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

### పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి
### ఏఐ సాయంతో ఎగవేతదారులను గుర్తించండి
### అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,ఏప్రిల్9(శ్రీచక్ర) : రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ. 1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

### ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం
### మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడి



న్యూఢిల్లీ,ఏప్రిల్9(శ్రీచక్ర) : భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉ ందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే సిద్ధం చేయండి.. మంత్రి లోకేశ్ ఆదేశం




అమరావతి, ఏప్రిల్ 9(శ్రీచక్ర) : ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్‌న్యూస్ చెప్పారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు ప్రారంభమైనాయి. తాజాగా విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, పది, ఇంటర్మీడియట్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలన్నారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'మనమిత్ర' యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జీఓ-117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే 48 శాతం పుస్తకాల ముద్రణ పూర్తైనట్లు అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అమరావతిలో కేంద్రీయ గ్రంథాలయం, శిక్షణ అకాడమీ, మ్యూజియం నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి సెలవులో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని టీచర్ల బదిలీలను పూర్తి చేసేందుకు మంత్రి లోకేష్ అనుమతి తెలిపారు.మొత్తం జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చించారు.

## రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో వర్షాలు

అమరావతి, ఏప్రిల్ 9(శ్రీచక్ర) : పశ్చిమ మధ్య దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఈరోజు ఉదయం 08.30 గంటల సమయానికి అదే ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోంది. సంబంధిత ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోస్పిరిక్ ఆవరణము వరకు విస్తరించి ఉంది. ఇది వచ్చే 12 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దాదాపు ఉత్తరం వైపుకు కదిలే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఇది ఉత్తర-ఈశాన్య దిశగా పునరావృతమై తదుపరి 24 గంటల్లో మధ్య బంగాళాఖాతం మీదుగా క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది.ఉపరితల ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంపై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. మధ్య మహారాష్ట్ర నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9కి.మీ ఎత్తులోఉపరిత ద్రోణితక్కువగా గుర్తించబడినది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుముల తో కూడిన జల్లులు రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకట బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

## ఒంటిమిట్టలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు


### హాజరు కానున్న సిఎం చంద్రబాబు
### 70వేల లడ్డూలను సిద్దం చేసిన టిటిడి



తిరుమల,ఏప్రిల్9((శ్రీచక్ర) : కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రామచంద్రుడి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో బుధవారం శ్రీవారి సేవకుల సాయంతో తిరుమల లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు. వీటిని ఒంటిమిట్ట తరలిస్తున్నారు. ఇకపోతే ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మంచినీరు తదితర ఏర్పాట్లు చేశారు.

## కోలుకుంటున్న పవన్ చిన్న కుమారుడు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. సింగపూర్ లోని ఓ స్కూల్ లో జరిగిన అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు. ఈ ప్రమాదంలో చేతులు, కళ్ళకు స్వల్ప గాయాలు అయ్యాయి. పొగ ఊపిరితిత్తుల్లోకి వెళ్లడంతో కాస్త ఇబ్బందిపడ్డాడు. ఇక విషయం తెలుసుకున్న పవన్ విశాఖ నుంచి సింగపూర్ కు వెళ్లారు. మరో వైపు మెగాస్టార్ చిరంజీవి కూడా భార్య సురేఖతో కలిసి సింగపూర్ వెళ్లారు. అగ్నిప్రమాదంలో చిక్కుకున్న మార్క్ శంకర్ కు సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. కాగా మార్క్ శంకర్ కు పెద్దగా ప్రమాదమేమీ లేదని, క్షేమంగానే ఉన్నాడని పవన్ కళ్యాణ్, చిరంజీవి తెలిపారు.



# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

### వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
### తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
### ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
### బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ



ముంబై,ఏప్రిల్9:(శ్రీచక్ర) విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# సంపాదకీయం

## ప్రమాదంలో ఆరోగ్యం....

అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదిక రూపొందించింది. ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని పేర్కొంది. లక్షణాలు లేనప్పటికీ 26% మందికి హైబీపీ, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నారు.అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025 నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ఆధారంగా 'ఆరోగ్యా?న్ని మీ ప్రాధాన్యతగా మలుచుకోండి' అనే స్పష్టమైన సందేశం ఇచ్చింది. అపోలో నివేదిక ప్రకారం చాలా మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించనప్పటికీ దీర్ఘకాలిక అనారోగ్య స్థితిని కలిగి ఉంటున్నారని పేర్కొంది. ఎలాంటి లక్షణాలు లేకున్నప్పటికీ 26 % మంది హైపర్‌టెన్షన్ కలిగి ఉంటే, 23% మంది మధుమేహం కలిగి ఉన్నారని గుర్తించింది.ఒకప్పుడు మద్యం తాగే వారికి మాత్రమే వచ్చే ఫ్యాటీ లివర్ ఇప్పుడు ఊబకాయం, మధుమేహం, రక్తపోటుతో ముడిపడిన ఆరోగ్య సమస్యగా మారింది. 257,199 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా... ఆశ్చర్యకరంగా 65% మందికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. కాగా వారిలో 85% మంది మద్యం సేవించనివారు కావడం గమనార్హం. సగానికి పైగా సాధారణ రక్త పరీక్షలు -అంటే సంప్రదాయ రోగ నిర్ధారణ పరీక్షలు మాత్రమే సమగ్ర వ్యాధి నిర్ధారణకు సరిపోవు.హెచ్ఓఎన్ నివేదిక 2025 ప్రకారం మెనోపాజ్ తర్వాత మహిళలకు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. మెనోపాజ్ కు ముందు మధుమేహం 14% మందిలో కనిపిస్తే ఆ తరువాత కాలంలో 40%కి పెరుగుతున్నాయి. ఊబకాయం కేసులు 76% నుండి 86%కి పెరిగాయి. ఫ్యాటీ లివర్ ప్రాబల్యం 54% నుండి 70%కి పెరిగింది. ఈ మార్పులు మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై హార్మోన్ల మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. మెనోపాజ్ కు చేరుకుంటున్న మహిళలకు చురుకైన, వ్యక్తిగత ఆరోగ్య ప్రణాళిక పాటించాలని ఈ నివేదిక చెబుతోంది.విద్యార్థులలో ఊబకాయం వేగంగా పెరుగుతోంది. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఈ నివేదిక ప్రకారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో 8% మంది ఇప్పటికే అధిక బరువు లేదా ఊబకాయంతో ఉన్నారు. ఇది ప్రారంభ సూచిక మాత్రమే. కౌమారదశలో ఊబకాయ గణనీయంగా పెరుగుతుంది. ఈ సమస్య కళాశాల విద్యార్థులలో 28% కనిపిస్తోంది. జీవనశైలి, ఆహార మార్పుల ప్రభావాన్ని ఇది తెలియజేస్తుంది. అదనంగా, కళాశాల విద్యార్థులలో 19% మంది ప్రీ-హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు కనుగొన్నారు. గతంలో గుర్తించిన దానికంటే చాలా ముందుగానే నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి.అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీత రెడ్డి మాట్లాడుతూ, "హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 నివేదిక మనం పరిష్కరించాల్సిన కీలకమైన సమస్యలను, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, బాల్య ఊబకాయానికి సంబంధించిన సమస్యలను వెల్లడిస్తుంది. మెనోపాజ్ తర్వాత జీవక్రియ ప్రమాదాల పెరుగుదల మనకు సాధారణ ఆరోగ్య పరీక్షల కంటే మరింత ఎక్కువ అవసరమనే దానికి స్పష్టమైన సూచిక. మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. మహిళలకు వారి ఆరోగ్య ప్రయాణంలోని ప్రతి దశలోనూ మద్దతును అందిస్తున్నాము. పిల్లలలో పెరుగుతున్న ఊబకాయం, ప్రీ-హైపర్‌టెన్షన్ రేట్లను కూడా ఈ నివేదిక నొక్కి చెబుతుంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తుంది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు, త్వరగా చర్య తీసుకోవాల్సిన సంకేతాలు. ఒక మార్గదర్శక సంస్థగా, దేశవ్యాప్తంగా వ్యక్తుల జీవితాల్లో, సామాజిక పరంగా మార్పు తీసుకురావాలని అపోలో నిశ్చయించుకుంది" అని అన్నారు.రక్తపోటు నిశ్శబ్దమైనదే కానీ నిత్య ప్రమాదంగా మారుతోంది. 2024లో సుమారు 4,50,000 మంది వ్యక్తులను పరీక్షించగా, వారిలో 26% మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, ఎటువంటి లక్షణాలు లేకుండా ఉన్నారని అపోలో నివేదిక తేలింది. భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధుల భారానికి అధిక రక్తపోటు కీలక తోడ్పాటుదారునిగా నిలుస్తుంది. దీనికి సరైన చికిత్స అందడంలేదు. రక్తపోటుపై మరింత అవగాహన కల్పించాలని ఈ నివేదిక కోరుతుంది. బీపీ ఆరోగ్య సంరక్షణ ప్రక్రియలో ఒక సాధారణ భాగంగా చేయాలని పేర్కొంది.ఎలాంటి లక్షణాలు లేకుండా కరోనరీ కాల్షియం స్కోరింగ్ చేయించుకున్న వ్యక్తులలో 46% మందికి రక్త నాళాలలో కాల్షియం పేరుకుపోవటం కనిపించింది, అది అథెరోస్క్లెరోసిస్ తొలి సంకేతం. వీరిలో 25% మందికి అబ్స్ట్రక్టివ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉంది. ఆందోళనకరమైన అంశమేమిటంటే, రక్త నాళాలలో కాల్షియం అధికంగా ఉన్నవారిలో 2.5% మంది 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించడానికి కాల్షియం స్కోరింగ్, సీటీ యాంజియోగ్రఫీ వంటి అధునాతన ఇమేజింగ్ పద్ధతుల ప్రాముఖ్యతను ఈ గణాంకాలు మరింతగా వెల్లడిస్తున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరికి గుండె సమస్యలు ఉన్నట్లు గుర్తించింది.భారతదేశ ప్రజారోగ్యంలో మానసిక ఆరోగ్యం చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉంది. కానీ తాజా డేటా దీనిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. ఖఊఖ-9 స్కేల్ ఉపయోగించి డిప్రెషన్ కోసం పరీక్షించిన 47,424 మంది వ్యక్తులలో, 7% మంది మహిళలు, 5% మంది పురుషులు క్లినికల్ గా డిప్రెషన్ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ భారం మధ్య వయస్కులలో (40?55) గరిష్ట స్థాయిలో కనిపించింది. ఈ గణాంకాలు పెరుగుతున్న సమస్యను మాత్రమే కాకుండా, ముందస్తు జోక్యానికి ఆటంకం కలిగించే లోతైన సామాజిక అపోహలను కూడా వెల్లడిస్తున్నాయి. సాధారణ ఆరోగ్య పరీక్షలలో సమగ్ర మానసిక ఆరోగ్య అంచనాలు, డిజిటల్ మానసిక ఆరోగ్య వేదికల విస్తృత ఉపయోగం, సానుకూల, సకాలంలో సంరక్షణను అందించడానికి సామాజిక స్థాయి అవగాహన కోసం అపోలో హాస్పిటల్స్ ప్రచారం చేస్తోంది.

# మధ్యాహ్న భోజన పథకం అకస్మిక తనిఖీ..

-ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ
-జెడ్పిహెచ్ హై స్కూల్ వంట ఏజెన్సీ పై ఆగ్రహం
-ఏపీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి









మంత్రాలయం , ఏప్రిల్ 9,(శ్రీచక్ర) : మంత్రాలయం మండలంలో ఏపీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మాధవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు . భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని , అలా కాకుండా విద్యార్థులకు నాసికరమైన భోజనాలు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి కోడిగుడ్డు 50 గ్రాములు ఉంటేనే తీసుకోవాలని అంతకంటే తక్కువ గ్రాముల ఉన్న కోడిగుడ్లను ఏజెన్సీకి తిరిగి పంపించాలన్నారు. చాలా పాఠశాలలో కోడిగుడ్ల పరిణామం 28 నుంచి 35 గ్రాములు ఉండడం గమనించిన చైర్మన్ కోడి గుడ్డు లు సరఫరా ఏజెన్సీ తో ఫోన్లో మాట్లాడుతూ 50 గ్రాముల పరిమాణం గల కోడిగుడ్లను సరఫరా చేయాలని లేకపోతే ఏజెన్సీని రద్దు చేస్తామని హెచ్చరించారు. హై స్కూల్లో రికార్డులో కంటే 1500 కోడిగుడ్లు అధికంగా ఉండడంతో వీటిపై విచారణ జరిపి , వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని అధికారులకు సూచించారు . అలాగే మాధవరం పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్లో పిల్లలు , గర్భవతి రిజిస్టర్లు ను బియ్యము గోదమ పండి ,చెక్కి , బెల్లం వంటి పదార్థాలు పరిశీలించి కాలం చెల్లిన ( డేట్ బార్ ) వంటి ఉంటే ఏజెన్సీ కి తిరిగి పంపించాలన్నారు. రిజిస్టర్లు సక్రమంగా లేకపోవడంతో ఐసిడిసిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమెకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. తదనంతరం రచ్చుమర్రి గ్రామ పరిధిలో ఉన్న మోడల్ స్కూల్ లు , అంగన్వాడి కేంద్ర సెంటర్ల లో రిజిస్టర్లను పరిశీలించారు. మోడల్ స్కూళ్లో డేట్ బార్ అయిన బెల్లము గోధుమ పిండి , బెల్లం ను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి తప్పులు మరల జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మంత్రాలయంలోని బీసీ హాస్టల్ వసతి గృహం , రామచంద్రనగర్ కాలనీ , రాఘవేంద్రపురం కాలనీలో అంగన్వాడి సెంటర్లలో రిజిస్టర్లు తనిఖీ చేశారు. మంత్రాలయం లోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల లో వంటశాలను తనిఖీ చేసి , సాంబర్ చేస్తున్నారా ? లేక ఎర్రనీళు ్ళ చేసి విద్యార్థులు అందిస్తున్నారా అని వంట ఏజెన్సీ పై మండిపడ్డారు. ప్రధానోపాధ్యాయులు హంపయ్య కు మీ పర్యవేక్షణ ఎక్కడ అని నిలదీశారు. వెంటనే ఏజెన్సీ కి ప్రధానోపాధ్యాయులు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. చిలకలడోణ గ్రామంలో ఉన్న అంగన్వాడీ , కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి చిన్నారుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పౌష్టికాహారం పంపిణీ పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తహసీల్దార్ రవి , ఎంఈఓలు రాఘున్న , ఖాజా మొహినుద్దీన్ , జిల్లా సివిల్ సప్లై అధికారి రాజు రఘువీర్ , ఐసిడిఎస్పి అధికారి నిర్మలా , సిడిపిఓ నరసమ్మ , మంత్రాలయం ఆర్ ఐ ఆదాం వీఆర్వోలు పెద్దకడుబూరు ఆర్ ఐ మహేష్ , భీమన్న గౌడ్ , నరసప్ప , ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి.. మా ప్రజల వలసలను తగ్గించేందుకు కృషి చేయండి.. :ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి






మంత్రాలయం, ఏప్రిల్ 9(శ్రీచక్ర) : కర్నూలు జిల్లా ఇంచార్జ్ మరియు నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ రామానాయుడు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. కర్నూలు జిల్లా ఇంచార్జ్, మంత్రి రామనాయుడు మాట్లాడుతూ, జిల్లాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని అలాగే కర్నూల్ ను డ్రోన్ హబ్ గా తీర్చి దిద్దాలని ప్రభుత్వం పని చేస్తుందని, పేదరికాన్ని నిర్మించాలని ఉద్దేశంతో పి-4 లో కూడా కర్నూలు జిల్లా ముందంజలో ఉందని మాట్లాడడం జరిగింది. అనంతరం మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మంత్రి తో మాట్లాడుతూ, మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్నటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని , అలాగే ఎండాకాలంలో మా మంత్రాలయం నియోజకవర్గం నుంచి వెళుతున్న వలసలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి సానుకూలంగా మంత్రి స్పందించారని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సమీక్షలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ కుమార్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి,ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, జిల్లా అధికారులు తదితరులు.

# తిరుమల, శ్రీకాళహస్తి భక్తుల కోసం కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..!!



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడో సారి అధికారం లోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తిరుపతి – కాట్పాడి లైన్ డబ్లింగ్ కు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తిరుపతి, శ్రీ కాళహస్తికి వచ్చే ప్రయాణీకులతో పాటుగా విద్య, వైద్య సంస్థలు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతానికి లబ్ది కలగనుంది. కేంద్రం మంత్రివర్గ భేటీలో తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నా యని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అదే విధం గా ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. భారతదేశంలో మొదటి రైలు మార్గం ఏ ప్రాంతాల మధ్య ప్రారంభించారు..? ముంబై-పూణే ముంబై – థానే ఢిల్లీ -ఆగ్రా చెన్నై -అరక్కోణం తాజాగా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొ చ్చారు. ఈ ప్రాజెక్టులో 17 మేజర్, 327 మైనర్ వంతెనలు వస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ పాస్ బ్రిడ్జ్‌లు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్ళుతుందని వివరించారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే సర్వే రిపోర్టులు పూర్తి కావటం..ఇక, ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర పడటంతో త్వరలోనే డబ్లింగ్ కు సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టే అవకాశం కనిపిస్తోంది.

## వెట్ ల్యాండ్ లను గుర్తించి నివేదిక అందచేయాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 9 (శ్రీచక్ర): సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో గుర్తించిన వెట్ ల్యాండ్ లపై నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్ ల్యాండ్ రూల్స్,2017 ప్రకారం జిల్లాలో వెట్ ల్యాండ్ సంరక్షణ, నిర్వహణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నీరు నిలువ ఉండే ప్రాంతాలు సహజ మైన లేదా కృత్రిమ,శాశ్వత మైన లేదా తాత్కాలిక, స్థిరమైన లేదా ప్రవహించే, తాజా, సముద్ర నీటి ప్రాంతాలతో సహా, తక్కువ అలల తో లోతు ఆరు మీటర్లు గల నీటి సముదాయాలను వెట్ ల్యాండ్ కింద పరిగణించబడుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న వెట్ ల్యాండ్ వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.. జిల్లాలో 333 వెట్ ల్యాండ్స్ ఉన్నట్లు స్పేస్ అప్లికేషన్ సెంటర్ అట్లాస్ గుర్తించిందని, ఆ మేరకు భూముల సరిహద్దులతో పాటు గ్రౌండ్ ట్రూతింగ్ తదితర వివరాలతో వారం లోపు నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సభ్యులు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డి.ఎఫ్.ఓ శ్యామల, ఇరిగేషన్ ఎస్ ఈ ద్వారకనాథ్ రెడ్డి,ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి ,జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, కర్నూలు అడిషనల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ,పొల్యూషన్ కంట్రోల్ ఈఈ కిషోర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి విజయ తదితరులు పాల్గొన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేస్తున్న తహసిల్దార్ రాంబాబు.

భీమవరం ఏప్రిల్ 9(శ్రీచక్ర) భీమవరం పట్టణానికి విచ్చేసిన 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కు విష్ణు కాలేజీ అతిథి గృహం నందు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికిన భీమవరం తహసిల్దార్ రావి రాంబాబు, సిపిఓ కె.శ్రీనివాస రావు, తదితరులు.ఏప్రిల్ 10న( బుధవారం) జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొనున్న చైర్మన్ లంకా దినకర్.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 10 ఏప్రిల్ 2025

# ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి 90 శాతం లక్ష్యాన్ని సాధించాలి

## జర్నలిస్టులకు అండగా ఉంటా

### సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన కలెక్టర్



కర్నూలు, ఏప్రిల్ 9 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా తెలిపారు. బుధవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోనీ కలెక్టర్ ఛాంబర్ లో సీఎం సహాయ నిధి కింద వచ్చిన రూ. 23,420 చెక్కును సీనియర్ జర్నలిస్ట్ వారణాసి ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టుమిసాల రామస్వామి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అనారోగ్యం కారణంగా జర్నలిస్టులు మృతి చెందుతున్నారని. మరోవైపు ఆపరేషన్లు చేయించుకొని బయటపడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల హెల్త్ కార్డు అన్ని ప్రైవేటు హాస్పిటల్లో వర్తింప అయ్యేలా చూడాలని కోరారు. సీఎం సహాయ నిధి కింద రూ. 23,420 వేలు ఇవ్వడం ఏపీ సీఎం చంద్రబాబుకు, మంత్రి టీజీ భరత్ కు, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టులు పెట్టుకున్న బిల్లులను 100% మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేన్నయ్య, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12 న శ్రీ వీర హనుమాన్ విజయ శోభా యాత్రను విజయవంతం చేయాలీ





కర్నూలు, ఏప్రిల్ 9 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని స్థానిక శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం వినాయక ఘాట్ నందు విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించబోయే శ్రీ వీర హనుమాన్ విజయ శోభా యాత్రను విజయవంతం కోసం బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సి. మద్దిలేటి, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు లక్కి రెడ్డి అమరసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ కర్నూలు నగరం మరియు కర్నూలు జిల్లా చుట్టు ప్రక్కన నివసించే అన్ని గ్రామాలలో ఉండే భక్తులు, హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ నాయకులు, ముఖ్యంగా యువకులు ఈ శోభా యాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, విభాగ్ అధికారి నీలి నరసింహ, విశేష సంపర్క ప్రముఖ్ విభాగం, బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ మీనుగ రాజేష్ , కర్నూలు జిల్లా కన్వీనర్ వెలగల సాయిరాం, బజరంగ్ దళ్ జిల్లా టోలి సభ్యులు మండ్ల హరికృష్ణ, గుజరాతి సురేష్, చమిరాజు శివ సాయినాథ్, పరశురామ్, గుంపిలి భాస్కర్, రాంబాబు గారు, యశ్వంత్ నాధ్, జయప్రకాశ్ సింగ్, బళ్లారి తేజ, ఉపేంద్ర నాయక్, జంపాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుపై 5% రాయితీ ఏప్రిల్ 30, 2025 వరకు మాత్రమే


### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### మూడు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు

కర్నూలు, ఏప్రిల్ 9 (శ్రీచక్ర): నగరంలో పన్నుదారుల సౌలభ్యం కోసం ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను చెల్లించేందుకు, వివిధ ప్రాంతాల్లో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏకమొత్తం చెల్లింపులపై 5% రాయితీ వర్తిస్తున్నందున, నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుదారుల రద్దీ పెరిగిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నగరపాలక కార్యాలయంతో పాటు ఈ క్రింద తెలిపిన ప్రాంతాల్లో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 30, 2025 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. అదేవిధంగా స్థానిక సచివాలయాలలో, అన్‌లైన్, మీ సేవ కేంద్రాలు, పురమిత్ర యాప్, వాట్సాప్ నెంబర్ 9552300009 ల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని పేర్కొన్నారు. కావున పన్నుదారులు త్వరపడి తమ ఆస్తిపన్నుపై వచ్చే 5% రాయితీని పొందవలసిందిగా, నగరాభివృద్ధికి తోడ్పడవలసిందిగా కమిషనర్ తెలిపారు. ×ప్రత్యేక కౌంటర్ల వివరాలు1. కల్లూరు వార్డు కార్యాలయం ? 85వ సచివాలయం 2. జె.యన్.ఆర్. నగర్ (రైతు బజార్ సమీపంలో) ? 62వ సచివాలయం3. బాలాజీ నగర్ ? 104వ సచివాలయం



**జూన్ లోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలి**
**తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలి**
**రీ సర్వేలో తప్పులు చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు, ఏప్రిల్ 09 (శ్రీచక్ర): ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి, 90 శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి ఉపాధి హామీ, త్రాగు నీరు, రీ సర్వే, గ్రామ,వార్డు సచివాలయాల కార్యకలాపాలు, పీజీఆర్ఎస్ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, పనుల కల్పన, మెటీరియల్ కాంపొనెంట్ ఖర్చు లో 99 శాతం లక్ష్యాలను సాధించామని, అలాగే కూలీలకు సగటు వేతనం 286 రూపాయలు ఇచ్చి రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నామని, ఎంపిడిఓ లు, ఏపివో లు, డ్వామా సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అభినందించారు. ఏప్రిల్, మే, జూన్ లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ కింద ఈ సమయంలో ఎక్కువగా పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..కాబట్టి ఈ నెలల్లో ముమ్మరంగా పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో 90 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వేసవి లో ఫార్మ్ ఫాండ్ లు, పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు, చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఈ పనులు రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమైన పనులని, అదే విధంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు ఎండా కాలంలో పశు, పక్ష్యాదుల దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 8 వేల 500 ఫార్మ్ ఫాండ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 5661 నిర్మాణాలకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఇందులో 1268 ప్రోగ్రెస్ లో ఉన్నాయని, 437 పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని, పెద్దకడుబూరు, సి.బెలగల్ , కౌతాళం, మంత్రాలయం, హోళగుంద మండలాలలో ఇంకా శాంక్షన్ లు ఎందుకు పెండింగ్ ఉన్నాయని, కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. జూన్ నాటికి ఫామ్ పాండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్తుంటే, ఇంకా శాంక్షన్ లు కూడా తీసుకోకపోతే ఎలా అని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలయ్యేలోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలు కచ్చితంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.

పశువుల నీటి తొట్టె నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులంలు పూర్తి చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించాలన్నారు.తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ..ప్రతి మండలంలో తాగునీటికి సంబంధించి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు తెలిపేలా, అందుకు సంబంధించిన ఫోన్ నెంబర్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పంచాయతీ నిధులతో చేయాలని, అంతకుమించి అయితే మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో రిపేర్లు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, ఆయా మండలాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించారా అని ఎంపిడిఓ లను , ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో ఆరా తీశారు.. తాగునీటి సమస్యలు రాకుండా డిపిఓ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈవోపీఆర్డీలు పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..స్పెషల్ ఆఫీసర్లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. వాటర్ సోర్స్ ఎక్కడ ఉంది? తగినంత నీరు ఉందా? ఉన్న నీటిని జూన్ చివరి వరకు ఎలా వినియోగించాలి? తదితర అంశాలపై సమీక్ష నిర్వహించుకుని ఒక ప్లాన్ తయారు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడైనా నీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కినట్లు వార్తలు వస్తే సీరియస్ గా తీసుకుంటామన్నారు.. గోనెగండ్ల మండలం ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. రీసర్వే జాగ్రత్తగా చేయాలని, ఎక్కడా తప్పులు జరగకూడదని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.. గతంలో వచ్చిన తప్పులు పునరావృతమైతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి ఆయా మండలాల్లో వచ్చిన సమస్యలను సక్రమంగా పరిష్కరించకుండా కలెక్టరేట్ కు పంపిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..భూ సంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహిస్తామని, అందుకు సంబంధించి రిమార్కులతో నివేదికను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్ డి వో లు ప్రతిరోజు తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.. క్యాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ రిపోర్ట్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన రిపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.గ్రామ వార్డు సచివాలయాల కార్యకలాపాలకు సంబంధించి మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ , ఈ కేవైసీ లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అదే విధంగా 0 నుండి 6 ఏళ్ళ వయసు పిల్లలకు ఆధార్ నమోదు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని మండలాల్లో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసి, ఆధార్ నమోదు చేయించాలని, అలాగే బర్త్ సర్టిఫికెట్ లేని వారికి సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవోలను ఆదేశించారు.. ఈ ప్రక్రియను డ్రైవ్ మోడ్ లో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేసిన వెంటనే సర్టిఫికేట్ పంపాలని తహసీల్దార్లను ఆదేశించారు... అదే విధంగా మద్దికెర, సి.బెలగల్ మండలాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా పత్తికొండ, కృష్ణగిరి మండలాలలో వెక్టరైజేషన్ ఇంకా పెండింగ్ లో ఉందని, పూర్తి చేసి ఉంటే గూగుల్ షీట్ లో అప్లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డ్వామా పిడి వెంకట రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జడ్పి సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మే 16న వివాహం చేసుకోదలచిన వారికి నగదు పారితోషకం

### Xమాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, ఏప్రిల్ 9 (శ్రీచక్ర): తన జన్మదినాన్ని పురస్కరించుకొని మే 16వ తేదీన వివాహం చేసుకునే జంటలకు 80,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు కేజీ వెంకటేష్ తెలిపారు. వివాహ పారితోషకం అందుకునే వారి కొరకు అప్లికేషన్లను అందుబాటులో ఉంచిన కార్యాలయాన్ని మౌర్య ఇన్ నందు ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా గత 30 సంవత్సరాలుగా సామూహిక వివాహాలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. వివాహం చేసుకునే వధూవరులలో ఒకరు కర్నూల్ నియోజకవర్గ పరిధిలోకానీ లేక పంచలింగాల, ఈ- తాండ్రపాడు, గొందిపర్ల, పూలతోట, దేవమాడ, దొడ్డిపాడు గ్రామాలకు చెందిన వారై ఉండాలన్నారు. అన్ని కులాల వారు మరియు ముస్లిం, క్రైస్తవులు కూడా వివాహాలు చేసుకుని వారితోషకం పొందడానికి అర్హులేనని ఆయన తెలిపారు. పారితోషకానికి దరఖాస్తు చేసుకునేవారు తమకు ఎటువంటి దురఅలవాట్లు లేవని, భవిష్యత్తులో చెడు అలవాట్లకు బానిసలు కామని డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుందని టీజీ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వధూవరులు ఇరువురు మేజర్లై ఉండాలని వారికి నగదు పారితోషికంతో పాటు, తాళిబొట్టు, కాలిమెట్టలు, పట్టు వస్త్రాలు అందజేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాశెట్టి శ్రీనివాసులు, వాయుగండ్ల సుబ్బారావు, కె రామస్వామి, శ్రీకాంత్, బాలయ్య, పాల్ రాజ్, హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

తిరుపతి, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరం నందు ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజి ఽ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. తరువాత మంత్రి మీడియాతో మాట్లాడారు. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం. 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లు ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారని అన్నారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, జే బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు. జగన్ రెడ్డి అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. జే బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, వేలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా జే బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది.

## ఓటర్ల సమస్యలను పరిష్కారిస్తాం


### కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



కర్నూలు, ఏప్రిల్ 9 (శ్రీచక్ర): రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపే ఓటర్ల సమస్యలను పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత నెల సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పురోగతిని సమావేశంలో ఆర్వో వివరించారు. వెంకటరమణ ఓటర్లు కిడ్స్ వరల్డ్ సమీపంలోని పోలింగ్ బూత్‌లో ఉన్నట్లు, ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేదంటూ గత నెల సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించారని ఆర్వో చెప్పారు. దీనిపై తగు చర్యలు చేపట్టామని, జోహరపురం ఇందిరమ్మ కాలనీలో 969 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో వారి కోసం అక్కడ ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వెంకటరమణ కాలనీ ఓటర్లకు పోలింగ్ కేంద్రం మార్పునకు దరఖాస్తులు ఇచ్చామని, తద్వారా వారికి సమీప పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని ఆర్వో వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్వో వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎమ్మార్వో ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, సినియర్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో ఏపీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి

మంత్రాలయం, ఏప్రిల్ 9(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఏపీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం వచ్చారు. వీరికి మఠం, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థులు శేషవస్త్రం , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం పీఆర్వో హోనళ్ళి వ్యాసరాజాచార్ , తహశీల్దార్ రవి , డిప్యూటీ తహశీల్దార్ గురురాజ్ రావు , పెద్దకడుబూరు ఆర్ ఐ మహేష్ వీఆర్వో భీమన్న గౌడ్ , భీమయ్య , వీఆర్ఏ అనిల్ , తదితరులు ఉన్నారు.



# పెనుప్రమాదం – తప్పిన ముప్పు!

**బీభత్సం సృష్టించిన బాణసంచా కాల్పులు**
**లక్షల్లో ఆస్తి నష్టం స్వల్ప గాయాలతో బయటపడ్డ పలువురు**
**గృహాలు, వ్యాపారసంస్థలకు అమర్చుకున్న గాజు పరికరాలు ధ్వంసం**
**అర్ధరాత్రి ఏంజరిగిందో తెలియని స్థానికులకు షాక్**
**ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు**
**వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఘటన**






రామచంద్రపురం, ఏప్రిల్ 9( శ్రీచక్ర) రామచంద్రపురం మార్కెట్ సెంటర్లో మంగళవారం రాత్రి క్షణికానందం కోసం కాల్చిన బాణాసంచా కారణంగా పేలుడు పెను ప్రమాదాన్ని కలిగించి బీభత్సాన్ని సృష్టించింది.దీంతో ఆప్రాంత పరిసర ప్రజలకు అర్ధరాత్రి ఏమి జరిగిందో తెలియని అయోమయ పరిస్థితిలో షాక్ కు గురయ్యారు . మంగళవారం రాత్రి శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా సమకూర్చి, కాలుస్తున్న సందర్భంలో అనుకోని విధంగా ఒకేసారి బాణాసంచా అంటుకోవడంతో పెద్ద ఎత్తున శబ్దాలతో పరిసర ప్రాంతాలన్నీ దెబ్బతిన్నాయి. ఈ సంఘటనలో పలువురు గాయపడి ప్రాణాలతో బయటపడ్డారు. ఈసంఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లో ఇల్లు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, సినిమా థియేటర్లు ఉండటంతో ఆభారీ శబ్దానికి పలు వస్తువులు, గృహాలకు, వ్యాపార సముదాయాలకు ఏర్పాటు చేసుకున్న గాజు అద్దాలు ,గాజుపరికరాలు , బస్సుల అద్దాలు వంటివి ఎన్నో పగిలి పటాపంచలై ఆపరిసరప్రాతాలు క్షణాల్లో బీభత్సం సృష్టించిన పరిస్థితి నెలకొంది.. మెయిన్ రోడ్డులో ఉన్న భవనాలకు అమర్చిన ఖరీదైన అద్దాలు సైతం పగిలిపోయాయి. ఒక బిల్డింగ్ కు సీలింగ్ సైతం ఊడిపోవటం పేలుడు తీవ్రత ఏస్థాయిలో జరిగిందో ఊహించవచ్చు. ప్రమాదం అర్ధరాత్రి జరగటంతో ప్రజలు ఏంజరుగుతుందో తెలియక షాక్ కు గురయ్యారు. మార్కెట్ సెంటర్లో తాపిమేస్త్రుల సంఘ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వ హిస్తుంటారు .అదే రీతిలో మంగళవారం ఇక్కడ జాగారం నిర్వహించి అనంతరం బాణసంచా కాల్పులు జరిపారు.అదిక మొత్తంలో పేలుడు పదార్థాలు వినియోగించడంతో ఒక్కసారిగా ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కొందరికి గాయాలు మినహా ఎలాంటి ప్రాణానష్ఠం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇలాంటి కార్యక్రమాన్ని జరుపు కోదలిచిన నిర్వాహకులు అప్రమత్తంగా ఉండకపోవడంతో ఎలాంటి ప్రాణాష్టం జరగకపోయినా ఆ పరిసర ప్రాంతాల్లో మాత్రం ఈ పేలుడు భయానక పరిస్థితి ఏర్పడి భారీస్థాయిలో ఆస్తి నష్టం వాటిల్లి పరిసర ప్రాంత ప్రజలను మాత్రం భయభ్రాంతులకు గురిచేసింది.నష్టపరిహారం కోసం బాదితులు ఆందోళన.ఇది ఇలా ఉండగా మంగళవారం రాత్రి జరిగిన పెను ప్రమాదానికి గురైన తమ ఇళ్ళకు అమర్చిన గాజు అద్దాలు, విద్యాసంస్థల్లో ఫర్నిచర్ కంప్యూటర్లు సైతం ధ్వంసం కావడంతో బాధితులు మాత్రం ఈసంఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇలాంటి పరిస్థితుల్లో తమ ఆస్తులు విధ్వంసం కావడంతౌ మాకు ఎవరు నష్టపరహారంఇస్తారని ప్రశ్నిస్తున్నారు. అలాగే బస్సు అద్దాలు పలుచోట్ల ఇళ్లల్లో అమర్చుకున్న సీలింగ్ సైతం ధ్వంసం కావడం పేలుడు ఏ స్థాయిలో ఉందో అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపీ బాధ్యులను శిక్షించాలని ఈ సందర్భంగా బాధితులు కోరుతున్నారు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని పరిసర ప్రాంతాల సైతం ముక్తకంఠంతో చెబుతున్నారు.

## బాణాసంచా పేలుడు ప్రాంతాన్ని పరిశీలించిన కూటమి నేతలు

### ఏమేర నష్టం వాటిల్లిందో అంచనాలు



రామచంద్రాపురం, ఏప్రిల్9(శ్రీచక్ర) రామచంద్రపురం మార్కెట్ సెంటర్లో జరిగిన బాణాసంచా పేలుడు జరిగిన ప్రాంతాన్ని పలువురు కూటమికి చెందిన నేతలు పరిశీలించారు. ఈ మేరకు సంఘర్షణ విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం , రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు బుదవారం సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు . దీంతో విషయం అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ కు తెలియడంతో ఆయన ఆదేశానుసారం ప్రమాద స్థలాన్ని సందర్శించి, వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఏ మేర నష్టం వాటిల్లిందో అంచనా వేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్ సెంటర్లో తాపిమేస్త్రి లు ఆధ్వర్యంలో ప్రతి ఏటా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వ హిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో కొందరికి గాయాలు మినహా ఎలాంటి ప్రాణానష్ఠం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ దేవుడే రక్షించాడు అంటూ కీర్తించారు. బాణాసంచా పేలుడు వివరాలను మంత్రి సుభాష్ కి తెలియజేశామని ఈ సందర్భంగా సత్యం తెలిపారు. ఇలాంటి సమయంలో కార్యక్రమ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ నాయుడు, , కూటమి నాయకులు, పోలీస్, ఫైర్, రెవిన్యూ ఇతర శాఖల అధికారులు కూడా సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో ఉన్నారు

## బాణసంచా పేలుడు పై కేసు నమోదు దర్యాప్తు!

### పోలీసులు అదుపులో కమిటీ మెంబర్లు , బాణసంచా తయారీదారుడు



రామచంద్రపురం, ఏప్రిల్ 9( శ్రీచక్ర)రామచంద్రపురం మార్కెట్ సెంటర్ నందు మంగళవారం రాత్రి జరిగిన బాణాసంచా పేలుడు పై రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ,టెంపుల్ మార్కెట్ సెంటర్ నందు స్వామివారి కల్యాణం ముగిసిన సందర్భంగా రాత్రి బాణసంచా కార్యక్రమం గుడి ఎదురుగా గల కొత్తగా నిర్మించబడి నిరుపయోగంగా ఉన్న మార్కెట్ యార్డ్ నందు బాణాసంచా పేలుడు సంభవించిందని పేర్కొన్నారు ఇక్కడ కార్యక్రమాలు జరిగిన అనంతరం పేల్చిన బాణసంచా ధ్వని తీవ్రతకు చుట్టుపక్కల షాపుల్లో ఉన్న గాజు ఐటమ్స్,ఇంటి డోర్ లు, బస్సులు అద్దాలు,ఇంటి సీలింగ్ లు పగిలినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసును నమోదు చేయండజరిగిందన్నారు.జరిగిన నష్టానికి కారణమైన ఆలయ కమిటీ మెంబర్లు తోపాటు , ద్రాక్షారామానికి చెందిన బాణాసంచా తయారీ దారుడు శ్రీ ఆంజనేయ ఫైర్ వర్క్ దావులూరు శివలను అదుపులోనికి తీసుకొని వారిపై పలు క్రైమ్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.అయితే ఈ సంఘటనలో ఎవరికి,ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు.

## దివ్యాంగ ఉద్యోగులకు ఫీల్డ్ విధుల నుండి మినహాయింపు పై కృతజ్ఞతలు .రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ

రామచంద్రపురం, ఏప్రిల్ 9 (శ్రీచక్ర)సచివాలయ దివ్యాంగ ఉద్యోగులకు ఫీల్డ్ విధులు నుండి మినహాయింపు ఇవ్వటంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపరిష్కరించాలంటూ దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు గతంలో మంత్రి నారా లోకేష్ కి, సచివాలయ శాఖ మంత్రి డోలాబాల వీరాంజనేయులుకి , తదితర డిపార్ట్ మెంట్ ఆఫ్ ఉమెన్, చిల్డ్రన్, వికలాంగులు, సీనియర్ సిటిజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారి ఐఏఎస్ కి , సచివాలయ శాఖ డైరెక్టర్ శివ ప్రసాద్ కి ప్రభుత్వ ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందించారు. సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలకు స్పందించి సోమవారం గ్రామ వార్డ్ సచివాలయ శాఖ డైరెక్టర్ ఎం శివ ప్రసాద్ అన్ని జిల్లా కలెక్టర్లకు గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఇచ్చిన వినతి పత్రంపై ప్రభుత్వ ఉన్నత అధికారులు సానుకూలంగా స్పందించి ఫీల్డ్ విధుల నుండి మినహాయింపు ఇవ్వడంతో దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయడం చాలా సంతోషకరమని రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ ఈసందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ శాఖ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ జీవీ సూర్యనారాయణ ని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ప్రేమ్ సుధా కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగభూషణరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట రత్నం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పాలన సాగుతోంది

**భీమవరంలో 6 కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, పిఏసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు**





భీమవరం ఏప్రిల్ 9 (శ్రీ చక్ర )రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోంది అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం మున్సిపాలిటీలోని 4,5,33 వార్డుల పరిధిలో ఆరు కోట్ల 30 లక్షల రూపాయలతో నిధులతో కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి బుధవారం సాయంత్రం కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ,పిఏసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరసయ్య అగ్రహారం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ గత కొంతకాలంగా అభివృద్ధిలో భీమవరం త్రీ టౌన్ చాలా వెనకబడిందని, నిర్లక్ష్యానికి గురయ్యింది అన్నారు. భీమవరం త్రీ టౌన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టమని, మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో బస్ డిపో నుండి కుమ్ముదవల్లి రోడ్డు వరకు సిసి రోడ్ నిర్మాణం చేయటంతో పాటు సెంటర్ లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎటువంటి నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని, భీమవరం ప్రజల తాగునీటి సమస్య త్వరలోనే పూర్తి పరిష్కారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే అంజిబాబుతో కలిసి సమన్వయంతో అన్ని విధాల భీమవరం లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని,ఎన్డీఏ కూటమి నాయకులందరూ సమన్వయంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు,టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి ప్రధాన కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, బిజెపి భీమవరం నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, బిజెపి జనరల్ జిల్లా జనరల్ సెక్రటరీలు సాయి దుర్గరాజు, కోమటి రవి, జనసేన నాయకులు బండి రమేష్, పలువురు టీడీపీ , జనసేన, బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాణసంచా పేలుడు నష్టం 18.20 లక్షలు రామచంద్రపురం ఆర్డీవో అఖిల




రామచంద్రపురం, ఏప్రిల్ 9 (శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణంలో గల మార్కెట్ సెంటర్ నందు సంభవించిన బాణసంచాపేలుడులో సుమారు 18 లక్షల ఇరవై వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా వేయడం జరిగిందని ఆర్డిఓ దేవరకొండ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం సంఘటన స్థలాన్ని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. రామచంద్రపురం టౌన్, 23వ వార్డ్, చెరువు గట్టు సెంట్లలో య.0.50 సెంట్లు భూమి నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మెంబర్లు ఏకాదశి పర్వదినం సందర్భముగా, మంగళవారం రాత్రి గం.1.00 నుండి గం.1.30నిమిషముల మధ్య కాలములో ప్రేలుడు పదార్థములతో బాణా సంచా నిర్వహించుట వలన ప్రేలుడు యొక్క విస్ఫోటనం సంభవించి, దాని ప్రభావంతో విస్ఫోటనం యొక్క తీవ్రత కారణముగా షాపులు, విద్యాసంస్థ, సినీ థియేటర్లు మరియు బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ కార్యాలయము యొక్క కిటీకీలు గ్లాస్ తలుపులు,ల్యాబ్ తలుపులు ,పర్సనల్ కంప్యూటర్లు తదితర ఇతర వస్తువులు ధ్వంసమైన కారణముగా బాధితులకు సుమారు పద్దెనిమిది లక్షల ఇరవేల రూపాయలు నష్టము వాటిల్లి ఉండవచ్చునని అంచనా వేసినట్లు తెలిపారు.అలాగే విస్ఫోటనంలో ఏవిధమైన జంతు మనుష్య ప్రాణ నష్టము జరగలేదని ఆర్డీవో అఖిల పేర్కొన్నారు.ప్రేలుడు సంఘటన జరిగిన స్థలం పరిశీలించి విషయాన్ని తెలియజేశారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాజ్యసభ సభ్యులు బోసు




రామచంద్రపురం, ఏప్రిల్ 9 (శ్రీచక్ర)రామచంద్రాపురం పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపి నిధుల 25, లక్షల రూపాయలుతో నిర్మాణం చేపట్టనున్న డ్రైనేజీకి శంకుస్థాపన చేసారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో 9 వా వార్డ్ శాంతినగర్ లో డ్రైనేజీ నిర్మాణానికి సుభాష్ చంద్రబోస్ శంకుస్థాపన చేయగా ఈకార్యక్రమానికి మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం ,మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ , అవార్డు కౌన్సిలర్ కోటి శ్రీకన్య దుర్గారావు , మున్సిపల్ వైస్ చైర్మన్ చింతపల్లి నాగేశ్వరరావు ,కౌన్సిలర్ కేత శ్రీను , మున్సిపల్ కమిషనర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సతీష్ రావు సచివాలయం అధికారులకు సత్కారం



రామచంద్రపురం, ఏప్రిల్ 9 (శ్రీచక్ర)డా: బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ కార్యదర్శిగా గ్రేడ్ ఫైవ్ నుండి గ్రేడ్ ఫోర్ గా ప్రమోషన్ పొంది బుధవారం బాధ్యతలు స్వీకరించిన కాశి రాకేష్ కుమార్ కి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఇటివల బదిలీ మీద హసన్ బాద గ్రామ వి ఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన నరహరిశెట్టి సత్యబాబు ,అదేవిధంగా ఉండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉంటూ హసన్ బాద గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాసుకి విడ్కోలు పలుకుతూ వారిని కూడా సర్పంచ్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గతంలో పనిచేసిన కార్యదర్శులు, ప్రస్తుత సచివాలయ సిబ్బంది ఎంతగానో సహకరించారని, క్రొత్తగా బాధ్యతలు స్వీకరించిన సెక్రటరీ కాశి రాకేష్ కుమార్ కూడా గ్రామాభివృద్ధికి, కార్య నిర్వహణలో పూర్తి సహకారాన్ని అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సెక్రటరీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పూర్తి అవగాహన కలిగిన సర్పంచ్ కు నాపూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు.వి ఆర్ ఓ నరహరిశెట్టి సత్తిబాబు ,ఇంచార్జ్ సెక్రటరీ శ్రీనివాసు మాట్లాడుతూ ఈ గ్రామంలో పనిచేయడం పట్ల వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈరోజు హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సచివాలయ సిబ్బంది కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 10 ఏప్రిల్ 2025

# దుర్గ గుడి భూముల లీజు పొడిగింపు వివాదం



విజయవాడ, ఏప్రిల్ 9, విజయవాడలో దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ప్రధాన ప్రాంతంలో ఉన్న దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు గడువు ముగియడంతో దానిని మరోమారు పొడిగించాలని లీజుదారుల నుంచి దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు అందాయి. అందులో విద్యా సంస్థను నిర్వహిస్తుండటంతో మరో 50ఏళ్లకు పొడిగించాలని లీజుదారులు అభ్యర్థించారు.యాభై ఏళ్లుగా నామమాత్రపు ధరతో ఉన్న దుర్గగుడి భూముల లీజును మరోసారి పొడిగించే ప్రతిపాదనకు దేవాదాయ శాఖ అభ్యంతం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత ఏమి జరుగుతుందో తెలియనందున ఆలయ భూముల్ని సమగ్రంగా సర్వే చేసి వాటిని శాశ్వతంగగా డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాత లీజు ప్రక్రియపై ముందుకు వెళ్లాలని ఆ శాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు.ఈ క్రమంలో దుర్గామల్లేశ్వర దేవస్థానం నుంచి పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో 5.90ఎకరాల భూమిని లీజుకు తీసుకున్న సిద్ధార్థ అకాడమీ పేరిట లీజు పొడిగించాలని కొందరు అధికారులు, దేవాదాయ శాఖ అధికారులకు మౌఖికంగా సూచించారు. దీంతో లీజు ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఎస్టేట్స్, లీగల్ విభాగం క్షుణ్ణంగా అధ్యయనం చేసి చట్ట ప్రకారం సాధ్యం కాదని తేల్చేశారు.యాభై ఏళ్లకు లీజును పొడిగిస్తే అప్పటికి 100ఏళ్లు పూర్తై యాజమాన్య హక్కుల్ని దేవస్థానం కోల్పోతుందని, భూమికి శాశ్వత యజమానులుగా లీజుదారులు అవుతారని అభ్యంతరం అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో లీజు గడువును తగ్గించి పొడిగించాలనే సూచనలు అందాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజు కొనసాగుతుండటంతో లీజు పొడిగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కొత్తగా మరోసారి లీజుకు తీసుకోవాల్సిందేనని కొత్త చట్టం ప్రకారమే లీజులు పొందాలని వివరణ ఇచ్చారు.ఈ క్రమంలో దుర్గగుడి భూముల లీజు వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చే బాధ్యత ఇంఛార్జి హోదాలో ఉన్న ఉన్నతాధికారి భుజాలకు ఎత్తుకున్నారు. పెద్దసార్ ఆదేశించారంటూ అధికారులపై ఒత్తిడి చేయడంతో లిఖిత పూర్వకంగా వివరణలు, ప్రతిపాదనలు ఇస్తే తప్ప తాము ముందుకు వెళ్లలేమని ఆ శాఖ అధికారులు తేల్చేశారు.దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతుండటంతో దేవాదాయ శాఖ చట్టానికి కొన్నేళ్ల క్రితం మార్పులు చేశారు. పాత చట్టంలో లీజుల పొడిగింపుకు అవకాశం ఉన్నా కొత్త చట్టంలో లీజు పొడిగింపు క్లాజ్ లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.ఇప్పటికే 50ఏళ్లుగా లీజులో ఉన్న భూముల్ని మరోసారి పొడిగించడం ప్రస్తుత చట్టం ప్రకారం సాధ్యం కాదని, అలా చేయాలంటే క్యాబినెట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిందేనని చెబుతున్నారు. దేవాదాయ శాఖ భూమి లీజు వ్యవహారంపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో తలెత్తే న్యాయవివాదాలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని భయపడుతున్నారు.ఈ క్రమంలో భూముల లీజు పొడిగించాలని ఒత్తిడి చేస్తోన్న అధికారినే ఏ నిబంధన ప్రకారం భూముల లీజు పొడిగించాలో ప్రతిపాదనలు పంపాలని దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయేతర భూమిగా వినియోగంలో ఉన్న భూమి విలువను ఎలా నిర్ణయిస్తారో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు లక్షన్నర లీజుగా చెల్లిస్తుండగా 10శాతం పెంపుదలతో లక్షా 65వేలుగా లీజు ధరను ప్రతిపాదించడంపై కూడా దేవాదాయశాఖ అభ్యంతరం చెబుతోంది.చట్టంలో లీజు పొడిగింపు అవకాశం లేనపుడు బహిరంగంగా జరిగే ప్రక్రియలోనే భూమి ధరను ఖరారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందులో విద్యా సంస్థలు కొనసాగుతుండటంతో బహిరంగ వేలాన్ని మినహాయించినా అద్దె ధరను మాత్రం మార్కెట్ ధరలకు అనుగుణంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.దేవాదాయ శాఖలో ఇన్‌ఛార్జి హోదాలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి లీజు వ్యవహారంలో లిఖిత పూర్వకంగా ప్రతిపాదనలు చేయకుండా ముందుకు వెళ్లలేమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. మౌఖిక ఆదేశాలను పాటిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు తాము బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలో గతంలో కానూరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నంబర్ 282లో ఉన్న 12.39 ఎకరాల భూమిని యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని సిద్ధార్థ అకాడమీ 1997 నవంబర్ 25న కోరగా అప్పట్లో దేవాదాయ శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను గుర్తు చేస్తున్నారు. దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో మార్కెట్ ధరలకు అనుగుణంగా లేకపోతే నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు.1975-76 భూమిని లీజుకు ఇచ్చినపుడు మొదటి ఆరేళ్లు రూ.6వేల రుపాయలకు లీజుకు ఇచ్చారని తర్వాతి పదేళ్లకు రూ.7వేలు, తర్వాత పదేళ్లు 8వేలు, ఆ తర్వాత పదేళ్లు 9వేలు, ఆ తర్వాత పదేళ్లు 10వేలు, ఆ తర్వాత ఏడాదికి రూ.11వేల అద్దె చెల్లించేలా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చినట్టు పేర్కొన్నారు.ప్రస్తుతం సిద్ధార్థ అకాడమీ పేరిట విజయవాడ మొగల్రాజపురంలోని సర్వే నంబర్ 76లో 8.22 ఎకరాలు, పటమట సర్వే నంబర్ 17లో 5.98ఎకరాల భూమి సిద్ధార్థ అకాడమీ పేరిట లీజుకు ఉంది. 2012 నాటికి ఈ భూముల విలువ రూ.176.34కోట్లుగా నిర్ధారించారు. పటమటలో ఉన్న భూమికి గజం రూ.30వేల చొప్పున రూ.86.83కోట్లు, మొగల్రాజపురంలో ఉన్న భూమికి గజం రూ.22,500 చొప్పున రూ.89.51కోట్లుగా ఉంది. ప్రస్తుతం ఈ విలువలు భారీగా పెరిగాయని దేవాదాయ శాఖకు వచ్చే ఆదాయం ఆ స్థాయిలో లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# టీడీపీ నేతలదే హవా...

విజయనగరం, ఏప్రిల్ 9, ఏపీలో కూటమి ఏకపక్ష విజయం దక్కించుకున్న జిల్లాల్లో విజయనగరం ఒకటి. దాదాపు అన్ని నియోజకవర్గాలను కైవసం చేసుకుంది కూటమి. బలమైన బొత్స సామ్రాజ్యం కూలిపోయింది. ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఓటమి చవిచూశారు. అయితే ఇంతటి విజయాన్ని నిలుపుకోలేని స్థితిలో ఉంది కూటమి. అధికారంలోకి వచ్చిన పది నెలలకే విభేదాల పర్వం మొదలైంది. పతాక స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లిమర్లలో పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే వర్సెస్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నట్టు పరిస్థితి మారింది. రెండు పార్టీల అధినాయకత్వాలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఈ ఇద్దరు నేతలు పట్టించుకోవడం లేదు. దీంతో ఇక్కడ కూటమిలో అడ్డగోలు చీలిక కనిపిస్తోంది.2024 ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున లోకం మాధవి పోటీ చేశారు. టిడిపి శ్రేణులు సహకరించడంతో భారీ మెజారిటీతో గెలిచారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాధవి టిడిపి శ్రేణులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శ ఉంది. టిడిపిని కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలో చేరిన వారికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. తనకంటూ నియోజకవర్గంలో ఒక సొంత క్యాడర్ను తయారు చేసుకునే పనిలో పడ్డట్టు తెలుస్తోంది. 2019లో కేవలం 5000 ఓట్ల వరకు మాత్రమే తెచ్చుకున్నారు మాధవి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు.గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారు నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు. తనకే టికెట్ వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. పార్టీ కోసం బాగానే ఖర్చు పెట్టారు. లోకేష్ పాదయాత్ర ముగింపును తన నియోజకవర్గంలో ఏర్పాటు చేయించారు. అయితే ఇక్కడ టిడిపికి మాజీమంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు ఉండేవారు. ఆయన వయోభారంతో పక్కకు తప్పుకోవడంతో బంగార్రాజుకు నియోజకవర్గ టిడిపి బాధ్యతలు అప్పగించారు. దీంతో తనకు టికెట్ ఖాయమని భావించిన కర్రోతు బాగానే కష్టపడ్డారు. పొత్తులో భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించడంతో బాధపడ్డారు. కానీ చంద్రబాబు సముదాయించడంతో జనసేన అభ్యర్థి లోకం మాధవి గెలుపు కోసం కృషి చేశారు. అయితే ఇప్పుడు అదే కర్రోతును నిర్లక్ష్యం చేస్తున్నారు ఎమ్మెల్యే మాధవి. టిడిపి క్యాడర్ తో పాటు నాయకత్వాన్ని నిర్వీర్యం చేసే పనిలో పడ్డారు. అందుకే ఇక్కడ విభేదాలు రోజు రోజుకు ముదురుతున్నాయి. పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఎత్తుకు పైఎత్తులు అన్నట్టు సాగుతున్నాయి.కూటమి అధికారంలోకి రావడంతో కర్రోతు బంగార్రాజు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కింది. కీలకమైన మార్క్ ఫెడ్ అధ్యక్ష పదవి దక్కడంతో ఆయన సైతం నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో జనసేన ఎమ్మెల్యే మాధవి తో విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఎమ్మెల్యే పాల్గొంటున్న కార్యక్రమానికి కుర్రోతు హాజరు కావడం లేదు. కర్రోతు బంగారు రాజు వెళ్తున్న కార్యక్రమానికి లోకం మాధవి రావడం లేదు. దీంతో కూటమిలో ఒక రకమైన విచ్ఛిన్నకర పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు ఈ నియోజకవర్గంలో బొత్స కుటుంబం పట్టు బిగిస్తోంది. పార్టీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే ఈ విషయాన్ని హై కమాండ్ దృష్టికి తీసుకు వెళ్లే పనిలో పడ్డాయి రెండు పార్టీల శ్రేణులు. అయితే మరోసారి అమరావతికి పిలిచి క్లాస్ పీకుతారా? లేకుంటే కీలక సూచనలు చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# రజనీని అడ్డంగా బుక్ చేస్తున్న ఎంపీ

గుంటూరు, ఏప్రిల్ 9, వైసిపి నేతల విషయంలో టిడిపి నేతలు కొంతమంది కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు కొంతమంది టీడీపీ నేతలు గతంలో తమ ఇబ్బంది పెట్టిన నాయకుల విషయంలో వెనక్కు తగ్గడం లేదు. ఈ విషయంలో పల్నాడు జిల్లా ముందుంటుంది. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు వర్సెస్ చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి విడుదల రజిని ల మధ్య వాతావరణం చినికి చినికి గాలి వానగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎంపీ కంటే మంత్రిగా ఉన్న రజిని పవర్ ఫుల్ గా ఉండేవారు.ఆమె మాటకు వైసీపీ అధిష్టానం వద్ద కాస్త వెయిట్ ఎక్కువగా ఉండేది. దీనితో రజిని ఆడిందే ఆట పాడిందే పాటగా ఉండేది. దీనికి తోడు అధికారులు కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమెకు పెద్ద ఎత్తున సహకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలా



సహకరించబట్టే ఐపీఎస్ అధికారులను అడ్డం పెట్టుకుని.. ఒక స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి ఏకంగా రెండు కోట్ల రూపాయలు రజనీ తీసుకున్నారు అనేది టీడీపీ ప్రధాన ఆరోపణ. ఇక రజనీ విషయంలో లావు కృష్ణదేవరాయలు ఇప్పుడు దూకుడుగా ఉన్నారు.ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. లావు కృష్ణదేవరాయలపై ఆరోపణలు చేసిన రజిని ఆ తర్వాత ఎంపీ ఇచ్చిన స్ట్రోక్ కి కంగుతిన్నారు. ఆమె మొదలు పెట్టారని తాను ఆపే ప్రసక్తే లేదని.. ఇది ఎక్కడ వరకు వెళుతుందో చూడాలంటూ లావు కృష్ణదేవరాయలు ఘాటుగా మాట్లాడారు. చాలెంజ్ కు తగ్గట్టు ఇప్పుడు రజిని వ్యవహారాలపై ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమె చేసిన అక్రమాలకు.. సంబంధించి నివేదికలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటుగా కేంద్ర ప్రభుత్వం పెద్దలకు కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా రైతుల భూముల విషయంలో ఆమె అనుసరించిన వైఖరి, పాల్పడిన అక్రమాలపై సాక్షాలతో సహా ఆయన ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఆమె మరిది గోపిని అడ్డం పెట్టుకొని ఆమె పెద్ద ఎత్తున చిలకలూరిపేట నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడ్డారు అనేది ఎంపీ ఆరోపణ. ఇప్పుడు వాటిని రుజువు చేసేందుకు పక్కా.. ఆధారాలతో ఆయన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా చిలకలూరిపేటలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో కొంతమంది రైతులు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు కూడా చేసారు.రజినీ పై చర్యలు తీసుకోవాలని ఆమె మరిది గోపి పై కేసు నమోదు చేయాలని కోరారు. ఇలాగే మరికొన్ని కేసులు బయటకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించిన వ్యవహారంలో ఏసీబీ అధికారులు గవర్నర్ అనుమతి తీసుకునే కేసు నమోదు చేశారు. దీనితో భవిష్యత్తులో రజనీకి ఇబ్బందులు తప్పవని.. ముఖ్యంగా లావు కృష్ణదేవరాయల నుంచి ఆమె మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని, ఇదే ఆమె రాజకీయ జీవితాన్ని నాశనం చేసినా ఆశ్చర్యం లేదంటూ కొంతమంది కామెంట్ చేస్తున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాఖపట్నం,విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో మృతి చెందిన బాలుడి బంధువులను ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కే.జి.ఎచ్ మార్చురీ వద్ద పరామర్శించారు. అనంతరం పి.విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ?. పోర్ట్ స్టేడియం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో బాలుడు మృతి చెందిన దుర్ఘట న పై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా వాటర్ వరల్డ్ యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశా రు. పై ప్రమాద విషయాన్ని పోర్ట్ చైర్మన్ దృష్టికి, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. గతంలో పోర్ట్ స్టేడియం లో గొ కార్టింగ్ కి వెళ్లిన తన మన మరాలు రోడ్డు పై పడిపోయి 45 రోజులు మంచంపై ఉందని గుర్తు చేసుకున్నారు.అయితే ఆ సమ యంలో తమవారిదే పొరపాటు అయి ఉండొచ్చని తాను ఆ ఘటన పై స్పందించలేదని చెప్పారు. వాటర్ వరల్డ్ యాజమాన్యం సేఫ్టీ ప్రికాషన్స్ అద్భుతముగా చేస్తు న్నామని తనతో చెప్పారనీ, చిన్న పిల్లలు ఆనందంగా ఆడుకోవడానికి వస్తున్నారనీ, సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని తాను వారితో చెప్పానని వివరించారు. నిన్న జరిగిన ఈ ఘటనలో చిన్నారి చావుకు కారణం విశ్వనాద్ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం మాత్రమేనన్నా రు. ప్రమాదం జరిగిన వెంటనే మోటార్ సైకిల్ పై ట్రీట్మెంట్ నిమిత్తం తీసుకువెళ్లగా, అప్పటికే బాలుడు మృతి చెందాడని తెలిపారు. భద్ర తా ప్రమాణాలు పాటించకుం డా, డబ్బు ఆపేక్ష లక్ష్యంగా యాజమా న్యం పసిపిల్లల ప్రాణాలతో ఆడు కుంటుందని ఎమ్మెల్యే ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో పిల్లలు మృత్యుకూపంలోకి వెళ్లే అవకాశం ఉందని కలెక్టర్కి వెంటనే విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ మూసివేయాలని కోరారు. ఇలాంటి భద్రతా ప్రమాణాలు లేని స్పోర్ట్స్ క్లబ్ లపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. పర్యాటకుల ఆనందానికి ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించని స్పోర్ట్స్ క్లబ్ లకు వెళితే మృత్యు కుహరంలోకి వెళ్లినట్లేనని, పర్యాటకులు ప్రమాదాలకు గురి కావద్దని ఎమ్మెల్యే సూచించారు.

# బిగ్ బాస్ లోకి అలేఖ్య చిట్టి పికెల్స్ సిస్టర్స్

రాజమండ్రి ఏప్రిల్ 9, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది ఎవరైనా ఉన్నారంటే వారు 'అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్. గత 4 రోజులుగా నెట్టింట వీరిపై ఒకటే ట్రోల్స్, మీమ్స్, క్లారిఫికేషన్ వీడియోస్, అపాలజీ వీడియోస్. చాలాకాలంగా పచ్చళ్ల వ్యాపారం చేస్తూ కస్టమర్లపై బూతులతో విరుచుకుపడడంతో వీరిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.ఈ క్రమంలోనే ప్రముఖ రియాల్టీ షో బిగ్ బాస్‌లో అలేఖ్య చిట్టి, రమ్య సిస్టర్స్‌లో ఒకరికి ఛాన్స్ వస్తుందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బిగ్ బాస్ సీజన్ 9 త్వరలోనే కొన్ని నెలల్లో ప్రారంభం కానుండగా.. ప్రతి ఏడాది ఆగస్ట్ లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్‌లో ప్రోగ్రాం స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో కంటెస్టెంట్స్ ఎంపిక, బిగ్ బాస్ ప్రోగ్రాం నిర్వహణ పనుల్లో టీం ఉంది.సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన వారికి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు బిగ్ బాస్ ఎంట్రీ దక్కుతుంది. 'అలేఖ్య చిట్టి పికిల్స్' సిస్టర్స్‌పై మీమ్స్, ట్రోల్స్, వీడియోలు 100 మిలియన్స్‌కు పైగా వీడియోలతో ట్రెండ్ అవుతున్నాయి. దీంతో వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని నెట్టింట చర్చ సాగుతోంది. అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్‌లో రీల్స్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న రమ్యకే ఆ అవకాశం ఉంటుందని నెటిజన్లు అంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో ఆమె చేసిన రీల్స్ ఎక్కువగా ట్రెండ్ అవుతుండడమే దీనికి కారణమని చెబుతున్నారు. తాజాగా, జియో హాట్ స్టార్‌లో పికిల్స్‌కు సంబంధించి ఓ సీన్ సైతం వీడియో షేర్ చేశారు. ప్రభాస్ ఛత్రపతి సినిమాలో ఓ సీన్‌తో వీడియో విడుదల చేశారు. తాజాగా, బిగ్ బాస్ ఆదిరెడ్డి కూడా తన యూట్యూబ్ ఛానల్‌లో ఈ విషయంపై స్పందించారు. వారిలో ఒకరు బిగ్ బాస్‌కు రావొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు.రాజమండ్రి వేదికగా 'అలేఖ్య చిట్టి పికిల్స్' పేరుతో ముగ్గురు సిస్టర్స్ సుమ కంచర్ల, అలేఖ్య చిట్టి, రమ్య మోక్ష కంచర్ల (రమ్య గోపాలకృష్ణ) సోషల్ మీడియాలో పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించారు. వీరిలో రమ్య తన రీల్స్‌తోనూ పాపులర్ అయ్యారు. తమను విమర్శించిన వారిపై అంతేస్థాయిలో సోషల్ మీడియా వేదికగా విమర్శలు సైతం చేశారు. అయితే పచ్చళ్లు ధరలు ఎక్కువగా ఉన్నాయంటూ ప్రశ్నించిన ఓ నెటిజన్‌కు వీరిలో ఓ అమ్మాయి అలేఖ్య అతనిపై బూతులతో విరుచుకుపడింది. ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇదే సమయంలో తమను కూడా అలానే తిట్టిందంటూ మరిన్ని ఆడియో లీక్స్ బయటకు వచ్చాయి. దీంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లపై ట్రోలింగ్ మొదలైంది. అంత దారుణంగా ఎలా తిడతారంటూ కామెంట్స్ చేశారు. దీంతో అక్క సుమ కంచర్ల తాను తిట్టలేదని.. తనను ట్రోల్ చెయ్యొద్దని వేడుకున్నారు. ఈ అంశంపై వివాదం ముదురుతున్న వేళ అలేఖ్య ఎట్టకేలకు సారీ చెప్పారు. తాను తప్పు చేశానని.. తాను ఎవరినైతే ఇప్పటివరకూ తిట్టానో వాళ్లందర్నీ సారీ అడుగుతున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు. దీంతో ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడినట్లే అనిపిస్తున్నప్పటికీ ఇంకా ట్రోలింగ్ మాత్రం కొనసాగుతూనే ఉంది.

# సజ్జల స్థానంలో సతీష్ రెడ్డి

కడప, ఏప్రిల్ 9, వైయస్సార్ కాంగ్రెస్ లో జగన్మోహన్ రెడ్డి విధేయత కలిగిన నేతలు చాలామంది ఉన్నారు. ఆయన చుట్టూ పార్టీకి స్తంభాల వ్యవహరించే నాయకులు ఉన్నారు. అయితే వారిపై 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. విమర్శలు వ్యక్తమయ్యాయి. వారి పేరు చెప్పి చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆ కీలక నాయకుల్లో ఒకరైన విజయసాయిరెడ్డి సైతం పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేయక ముందు నుంచే ఆయనకు సన్నిహితుడు విజయసాయిరెడ్డి. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయి కాలక్రమంలో జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మిన బంటుగా మారిపోయారు. అటువంటి వ్యక్తి పార్టీ నుంచి బయటకు వెళ్లే క్రమంలో అనేక రకాల ఆరోపణలు చేశారు. కోటరీని మార్చుకోకుంటే మాత్రం జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. పరోక్షంగా వైవి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ల పై సంచలన ఆరోపణలు చేశారు విజయసాయిరెడ్డి.అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పార్టీలో కీలక నియామకాలు చేపడుతున్నారు. అందులో భాగంగా సజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యతల నుంచి తొలగిస్తుండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత సజ్జల చుట్టూ వివాదాలు నడిచాయి. చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సజ్జలపై ఆరోపణలు చేశారు. ఆయన తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి మాత్రం సజ్జల రామకృష్ణారెడ్డికి అవకాశం ఇస్తూనే ఉన్నారు. ఏకంగా ఆయనకు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకునే బాధ్యతలు అప్పగించారు. ఇటీవల విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సజ్జలను జగన్మోహన్ రెడ్డి మార్పు చేయడం మాత్రం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవరెడ్డిని సోషల్ మీడియా ఇన్చార్జి పదవి నుంచి తొలగించారు. ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం రాష్ట్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారు. దీంతో జగన్మోహన్ రెడ్డికి తత్వం బోధపడినట్లు అయింది.మరోవైపు సజ్జల రామకృష్ణారెడ్డి ఖాళీ చేసిన రాష్ట్ర సమన్వయకర్త పదవిని తన సొంత నేతకు అప్పగించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. 2024 ఎన్నికలకు ముందు టిడిపి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సతీష్ రెడ్డికి ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చారు. సతీష్ రెడ్డి సుదీర్ఘకాలం వైయస్సార్ కుటుంబం పై పోటీ చేస్తూ వచ్చారు. ముందుగా రాజశేఖరరెడ్డి, తరువాత జగన్మోహన్ రెడ్డి లపై పోటీ చేస్తూ వచ్చిన ఆయనకు 2024 ఎన్నికల్లో టికెట్ నిరాకరించారు చంద్రబాబు. ఆ ఎన్నికల్లో బీటెక్ రవికి అవకాశం కల్పించడంతో బయటకు వచ్చేసారు సతీష్ రెడ్డి. అయితే పార్టీ ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో అదే పార్టీలో కొనసాగుతున్నారు. చాలా యాక్టివ్ గా పని చేస్తున్నారు. అందుకే రాష్ట్ర సమన్వయ బాధ్యతలను సతీష్ రెడ్డికి అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.అయితే సజ్జల రామకృష్ణారెడ్డికి వేరే బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. కానీ సజ్జలను రాష్ట్ర సమన్వయకర్త బాధ్యతలు నుంచి తొలగిస్తే మాత్రం ఆయన ఇబ్బంది పడక తప్పదు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసులకు భయపడి దూరంగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇటువంటి సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం ఆ పదవులను దూరం చేస్తుండడం మాత్రం కొత్త ఆలోచనలు తెరపైకి వస్తున్నాయి. సజ్జలకు పొమ్మనలేక పొగ పెడుతున్నారా అన్న అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

## వరుసగా 4 ఓటములు.. సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరుతుందా?



ఐపీఎల్ 2025 సీజన్‌ను విజయంతో ఘనంగా ప్రారంభించిన చెన్నై సూపర్ కింగ్స్.. మరో గెలుపు కోసం నిరీక్షిస్తూనే ఉంది. ఆ జట్టు వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఓటమి పాలైంది. పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన హైస్కోర్ గేమ్‌లో చెన్నై 18 పరుగులు తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ ప్రియాంశ్ ఆర్య(103) మెరుపు శతకంతో 219 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం సీఎస్‌కే 201 పరుగులే చేసి ఓటమిపాలైంది. డెవాన్ కాన్వే(69) హాఫ్ సెంచరీతో రాణించినా.. మూడు సిక్స్‌లతో ధోనీ(27) దూకుడుగా ఆడినా ఫలితం దక్కలేదు. దూకుడైన అప్రోచ్ లేకపోవడం చెన్నై సూపర్ కింగ్స్ కొంపముంచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్‌కే అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించి విజయం సాధించిన చెన్నై.. ఆర్‌సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్‌తో పాటు పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. బ్యాటింగ్ విభాగం బలహీనంగా ఉండటం.. మిడిలార్డర్‌లో పవర్ హిట్టర్ లేకపోవడం.. చెత్త ఫీల్డింగ్.. బౌలింగ్ విభాగం నూర్ అహ్మద్‌పైనే ఆధారపడి ఉండటం చెన్నై విజయవకాశాలను దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుత ఆటను చూస్తుంటే చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ చేరుతుందా? అనే సందేహం కలుగుతోంది. వరుసగా నాలుగు పరాజయాలతో చెన్నై పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో కొనసాగుతోంది.ప్రస్తుత పరిస్థితుల్లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే తమ ఆట తీరును మెరుగుపరుచుకోవాలి. లీగ్ దశలో సీఎస్‌కే ఇంకా 9 మ్యాచ్‌లే ఆడుతోంది. ఈ 9 మ్యాచ్‌ల్లో 8 గెలిస్తేనే ఏ జట్టుతో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరుతోంది. మరో రెండు మ్యాచ్‌లు ఓడి.. ఏడు గెలిచినా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరో 3-4 మ్యాచ్‌లు ఓడితే మాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంటుంది. చెన్నై సూపర్ కింగ్స్ పుంజుకుంటుందా? ప్లే ఆఫ్స్ చేరకుండా టోర్నీ నిష్క్రమిస్తుందా? కామెంట్ చేయండి.

## ప్రియాంశ్ ఐపీఎల్ ఛాన్స్.. ఆ 8 బంతులే కారణం!!



ఐపీఎల్ 2025 తాజాగా జరిగిన మ్యాచులో ఫాస్టెస్ట్ సెంచరీ హీరోగా అవతరించాడు ప్రియాంశ్ ఆర్య. సీఎస్కేపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ బాది తన జట్టు మంచి స్కోరు సాధించేలా చేశాడు. వరుసగా వికెట్లు పడిపోతున్నా.. ఆత్మవిశ్వాసంతో ధనాధన్ ఇన్నింగ్స్ ఆడుతూ విజయంలో కీలకంగా వ్యవహరించాడు.దీంతో మ్యాచ్ ముగిశాక క్రికెట్ అభిమానులు, మాజీలు.. ప్రియాంశ్ ఆర్యపై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలోనే పంజాబ్ సహాయక కోచ్ బ్రాడ్ హడిన్.. ప్రియాంశ్ గురించి ఆసక్తికర విషయాలు చెప్పాడు. ఐపీఎల్ మొదలవ్వడానికి ముందు అతడు కేవలం 8 బంతులే నెట్స్ లో ప్రాక్టీస్ చేసినట్లు గుర్తు చేసుకున్నాడు. అలానే ప్రియాంశ్ చిన్ననాటి కోచ్ సంజయ్ భరద్వాజ్ కూడా.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు."మీతో మాట్లాడే ముందే ప్రియాంశ్ నాకు ఫోన్ చేశాడు. 'నమస్కారం సర్' అని చెప్పి.. ఎలా ఆడాను సార్ అని అడిగాడు. ఏమైందని తిరిగి అడిగాను. నేదేం లేదు సార్. అంతా దేవుడే చేశాడు. అని నవ్వాడు. అంటే నేనెప్పుడు దేవుడే చేస్తాడని చెబుతుంటాను. అదే తిరిగి చెప్పాడు. అలానే నాకు ఉదయం 7.30 గంటలకు కాల్ చేశాడు. మ్యాచ్ ముగిశాక తర్వాత 2-3 గంటలకు నిద్ర పోయినట్లు చెప్పాడు. ఎప్పుడూ ఇలానే ఉంటాడు. ఎంతో వినయంగా, గౌరవంగా ఉంటాడు." అని సంజయ్ చెప్పుకొచ్చాడు.

## ఓవైపు లక్నో, మరోవైపు పంజాబ్ విజయాలు.. ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకునేది ఈ జట్లే?

మంగళవారం ఏప్రిల్ 8న రెండు మ్యాచ్‌లు జరిగాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను నాలుగు పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో లక్నో ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానానికి చేరుకుంది.మరోవైపు రెండో మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దీంతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయింది. అలాగే పంజాబ్ మూడు విజయాలతో 4వ స్థానంలో నిలిచింది.

2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఈ రేసులో అగ్రస్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ రెండవ స్థానంలో ఉంది. సోమవారం ముంబై ఇండియన్స్ పై విజయం సాధించిన తరువాత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది.

ఎఖఒ 2025 పాయింట్ల పట్టికలో ఏ జట్టు ఏ స్థానంలో ఉంది?

1) ఢిల్లీ క్యాపిటల్స్ : (మ్యాచ్‌లు ? 3, గెలుపు ? 3, ఓడినవి ? 0, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 6, నెట్ రన్ రేట్ ? 1.257)
2) గుజరాత్ టైటాన్స్ : (మ్యాచ్‌లు ? 4, గెలుపు ? 3, ఓడినవి ? 1, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 6, నెట్ రన్ రేట్ ? 1.031)
3) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు : (మ్యాచ్‌లు ? 4, గెలుపు ? 3, ఓడినవి ? 1, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 6, నెట్ రన్ రేట్ ? 1.015)
4) పంజాబ్ కింగ్స్ : (మ్యాచ్‌లు ? 4, గెలుపు ? 3, ఓడినవి ? 1, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 6, నెట్ రన్ రేట్ ? +0.289)
5) లక్నో సూపర్ జెయింట్స్ : (మ్యాచ్‌లు ? 5, గెలుపు ? 3, ఓడినవి ? 2, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 6, నెట్ రన్ రేట్ ? +0.078)
6) కోల్‌కతా నైట్ రైడర్స్ : (మ్యాచ్‌లు ? 4, గెలుపు ? 2, ఓడినవి ? 2, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 4, నెట్ పరుగు రేటు ? -0.056)
7) రాజస్థాన్ రాయల్స్ : (మ్యాచ్‌లు ? 4, గెలుపు ? 2, ఓడినవి ? 2, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 4, నెట్ పరుగు రేటు ? -0.185)
8) ముంబై ఇండియన్స్ : (మ్యాచ్‌లు ? 5, గెలుపు ? 1, ఓడినవి ? 4, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 2, నెట్ పరుగు రేటు ? 0.010)
9) చెన్నై సూపర్ కింగ్స్ : (మ్యాచ్‌లు ? 5, గెలుపు ? 1, ఓటమి ? 3, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 2, నెట్ రన్ రేటు ? -1.629)
10) సన్‌రైజర్స్ హైదరాబాద్ : (మ్యాచ్‌లు ? 5, గెలుపు ? 1, ఓటమి ? 4, ఫలితం లేదు ? 0, టై ? 0, పాయింట్లు ? 2, నెట్ రన్ రేట్ ? -1.629).


## జరిమానా విధించినా తగ్గని దిగ్వేశ్ రథీ.. కొత్త తరహా సెలబ్రేషన్స్‌తో వివాదం..

కోల్‌కతా: లక్నో సూపర్ గెయింట్స్ స్పిన్నర్ దిగ్వేశ్ రథీ.. మళ్లీ వివాదాస్పద రీతిలో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఐపీఎల్‌లో మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో అతను వికెట్ తీసిన తర్వాత కొత్త తరహాలో సంబరాలు చేసుకున్నాడు. తన అభిమాన స్పిన్నర్ సునిల్ నరైన్‌ను ఔట్ చేసిన తర్వాత దిగ్వేశ్



గ్రౌండ్‌పై రాస్తున్నట్లుగా సెలబ్రేట్ చేసుకున్నాడు. నోట్‌బుక్ సెలబ్రేషన్ బదులుగా.. మైదానంలో గడ్డిమీద పేరు రాస్తూ సంబురాలు చేసుకొని మళ్లీ వివాదంలో చిక్కుకున్నాడు. ఇప్పటికే పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రియాన్ష్ ఆర్యాను ఔట్ చేసి నోట్‌బుక్ సంబరాలు చేసుకున్న రథీకి జరిమానా వేసిన విషయం తెలిసిందే. ఈసారి ఐపీఎల్‌లో రెండు సందర్భాల్లో అతనికి జరిమానా విధించారు. కొత్త తరహాలో సంబరాలు చేసుకున్న దిగ్వేశ్‌కు ఇప్పుడు బీసీసీఐ ఎటువంటి శిక్ష వేస్తుందో చూడాల్సిందే.కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఈడెన్‌గార్డెన్ వేదికగా ఆద్యంతం ఉత్కంఠభరితంగా జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్‌లో విజయం కోసం ఇరు జట్లూ హోరాహోరీగా తలపడ్డా లక్నోనే గెలుపు వరించింది. లక్నో నిర్దేశించిన 239 పరుగుల ఛేదనలో కేకేఆర్ 4 పరుగుల దూరంలో ఆగిపోయింది. పూరన్ (36 బంతుల్లో 87 నాటౌట్, 7 ఫోర్లు, 8 సిక్సర్లు), మార్ష్ (48 బంతుల్లో 81, 6 ఫోర్లు, 5 సిక్సర్లు), మార్క్రమ్ (28 బంతుల్లో 47, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) వీరవిహారంతో లక్నో.. నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 238 పరుగుల రికార్డు స్కోరు చేసింది. భారీ ఛేదనలో కేకేఆర్.. 20 ఓవర్లలో 234/7 వద్దే ఆగిపోయింది. కెప్టెన్ అజింక్యా రహానే (35 బంతుల్లో 61, 8 ఫోర్లు, 2 సిక్సర్లు),వెంకటేశ్ అయ్యర్ (29 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్)తో పాటు ఆఖర్లో రింకూ సింగ్ (15 బంతుల్లో 38 నాటౌట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) పోరాడినా ఆ జట్టుకు పరాభవం తప్పలేదు.

## భర్తకు దూరంగా బాక్సర్ మేరీ కోమ్.. విడాకులు తీసుకోబోతున్నారా..?



భారత బాక్సింగ్ లెజెండ్ మేరీ కోమ్ ప్రస్తుతం తన భర్తకు దూరంగా ఉంటున్నారా..? త్వరలో వాళ్లిద్దరూ విడాకులు తీసుకోబోతున్నారా..? మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలు వారి మధ్య చిచ్చుపెట్టాయా..? అంటే ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమే ఎక్కువగా వినిపిస్తోంది. బాక్సర్ మేరీ కోమ్ తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది.మీడియా కథనం ప్రకారం.. బాక్సర్ మేరీ కోమ్ 2005లో ఆంఖోలర్ అకా ఓన్లర్‌ను 2005లో వివాహం చేసుకుంది. వారికి నలుగురు పిల్లలున్నారు. వారిలో ముగ్గురు అబ్బాయిలు కాగా, ఒకరు అమ్మాయి. ఇన్నాళ్లు కలిసి ఉన్న ఈ కుటుంబం ఇప్పుడు విడిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. మేరీ కోమ్ తన నలుగురు పిల్లలను తీసుకుని ఫరీదాబాద్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆమె భర్త అకా ఓన్లర్ తన తరఫు కుటుంబసభ్యులతో ఢిల్లీలోనే ఉన్నట్లు సమాచారం.మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలే వారి మధ్య చిచ్చుపెట్టినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అకా ఓన్లర్ ఓడిపోయారు. ఎన్నికల ప్రచారం కోసం ఆయన ఏకంగా రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. భారీగా ఖర్చుపెట్టి భర్త ఓడిపోవడంపై కోమ్ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలోనే ఇద్దరి మధ్య వివాదం మొదలైందని, చివరికి మేరీ కోమ్ తన నలుగురు పిల్లలను తీసుకుని ఫరీదాబాద్‌కు వెళ్లిపోయిందని ప్రచారం జరుగుతోంది.అయితే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం అకా ఓన్లర్‌కు ఇష్టం లేదని, మేరీ కోమ్ బలవంతపెట్టి మిగ ఆయనను బరిలో దింపిందని సదరు జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. మేరీ కోమ్ కోసం, పిల్లల బాగోగులు చూసుకోవడం కోసం ఓన్లర్ తన ఫుట్‌బాల్ కెరీర్‌ను ఫణంగా పెట్టాడని, ఇప్పుడు కోమ్ అతడిని వదిలేసి దూరంగా ఉంటోందని ఓ బాక్సర్ చెప్పాడు. అంతేగాక కోమ్ మరో మహిళా బాక్సర్ భర్తతో చనువుగా ఉంటున్నట్టు కూడా పేరు చెప్పడానికి ఇష్టపడని ఆ బాక్సర్ తెలిపాడు.


## కాజీరంగా నేషనల్ పార్క్‌లో సచిన్ జీపు సఫారీ..



వీడ్కోలు అనంతరం క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ తన విలువైన సమయాన్ని కుటుంబం కోసం కేటాయిస్తున్నారు. సమయం దొరికినప్పుడల్లా ఫ్యామిలీతో కలిసి ట్రిప్‌కు వెళ్తూ సందడి చేస్తున్నారు. అంతేకాదు, సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ తనకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు షేర్ చేసుకుంటున్నారు.సచిన్ తాజాగా తన కుటుంబంతో కలిసి అస్సాంలో పర్యటించారు. అక్కడి కాజీరంగా నేషనల్ పార్క్ ను సందర్శించారు. పార్క్‌లో జీపు సఫారీ చేస్తూ సందడి చేశారు. అంతేకాదు.. అక్కడ ఏనుగులకు ఆహారం కూడా అందించారు. ఈ సందర్భంగా అక్కడ ఎంతో సరదాగా గడిపారు. సచిన్ రాకపై సమాచారం తెలుసుకున్న అభిమానులు.. భారీగా అక్కడకు చేరుకున్నారు. ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ మ్యాక్స్‌వెల్‌కు జరిమానా.. 25శాతం మ్యాచ్ ఫీజులో కోత..!

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు పంజాబ్ కింగ్స్ ఆల్ రౌండర్ జరిమానా విధించారు. మాక్స్‌వెల్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఓ డీమెరిట్ పాయింట్‌ని జోడించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2లోని లెవల్ 1 తప్పదానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి మ్యాక్స్‌వెల్ సైతం అంగీకరించాడని, దాంతో మ్యాచ్‌ఫీజులో 25శాతం కోత విధిస్తున్నట్లు బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, మ్యాక్స్‌వెల్ చేసిన తప్పేంటో మాత్రం చెప్పలేదు. సీఎస్‌కేతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ బ్యాటింగ్‌లో విఫులమయ్యాడు. కేవలం ఒక పరుగు చేసిన పెవిలియన్‌కు చేశాడు. సీఎస్‌కే స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు 18 పరుగుల తేడాతో విజయం సాధించింది.పంజాబ్ జట్టు ప్రస్తుతం నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, ఒక ఓటమితో ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. ఇదిలా ఉండగా.. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఒక ఆటగాడికి జరిమానా విధించడం ఇదే తొలిసారి కాదు. ఈ ఐపీఎల్ సీజన్‌లో పలువురు ఆటగాళ్లకు జరిమానా విధించారు. వివాదాస్పద రీతిలో సంబరాలు చేసుకున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు చెందిన దిగ్వేష్ రాఠీకి మూడుసార్లు జరిమానా విధించగా.. అదే సమయంలో రిషబ్ పంత్, ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, మొదటి మూడు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్‌కు నాయకత్వం వహించిన రియాన్ పరాగ్, గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మలకు సైతం జరిమానా విధించారు.



# ఆపిల్ తిన్నవెంటనే నీళ్లు తాగుతున్నారా.. అయితే ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.




ఆపిల్ – రోజుకు ఒకటి తింటే వైద్యుడి అవసరం ఉండదని అందరికీ తెలిసిన మాట. పోషకాలను పుష్కలంగా కలిగి ఉండే ఈ ఫలం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పిల్‌లో ఫైబర్, విటమిన్ అ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే కారణంగా, శరీరానికి శక్తినిస్తాయి, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. కానీ, చాలామంది ఆపిల్ తిన్న వెంటనే నీళ్లు తాగడం అనుసరిస్తుంటారు. ఈ అలవాటు నిజంగా మంచిదేనా? లేక దానికి వ్యతిరేకంగా ఆరోగ్యానికి ప్రమాదకరమా? నీరు మన శరీరానికి అత్యవసరమైనది, ఇది జీవక్రియలను సక్రమంగా నిర్వహించడానికి, పోషకాలను రవాణా చేయడానికి , శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి సహాయపడుతుంది. అయితే సాధారణంగా ఫలాలను తిన్న తర్వాత శరీరంలో జీర్ణక్రియ జరగడానికి కొంత సమయం అవసరం. అయితే కొంతమంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆపిల్ తిన్న వెంటనే చల్లటి నీరు తాగితే ఏమవుతుందో తెలుసుకుందాం.. జీర్ణక్రియపై ప్రభావం ఆపిల్ తినడం ద్వారా ఉత్పన్నమయ్యే ఆమ్లాలు జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ వెంటనే నీళ్లు తాగడం వలన ఆ ఆమ్లత తగ్గిపోతుంది. దీంతో ఆహారం సరిగ్గా జీర్ణమవకుండా ఇబ్బందులు తలెత్తవచ్చు. ఫలితంగా ఎసిడిటి, గ్యాస్, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఆయుర్వేద అభిప్రాయం ఆయుర్వేద ప్రకారం, ఫలాలు తినిన వెంటనే నీళ్లు తాగకూడదు. ముఖ్యంగా చల్లటి నీళ్లు అయితే, జీర్ణాగ్ని మందగిస్తుంది. ఇది 'అజీర్ణం'కు దారి తీస్తుంది. దాంతోపాటు శరీరంలో 'టాక్సిన్స్' పేరుకుపోయే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు కారకమవవచ్చు. ఎప్పుడు నీళ్లు తాగాలి? ఆపిల్ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల గ్యాప్ ఇవ్వడం ఉత్తమం. ఇది శరీరానికి తేలికగా జీర్ణక్రియ జరుగేందుకు సహాయపడుతుంది. ఆ తర్వాత తాగిన నీరు శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, ఆరోగ్యాన్ని మరింత బలంగా చేస్తుంది తప్పులు చేయకండి ఆహార అలవాట్లలో చిన్నచిన్న తప్పులు కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తాయి. ఆరోగ్యానికి మేలు చేసే ఆపిల్‌ను తినటం మంచిదే కానీ, దాని తిన్న వెంటనే నీళ్లు తాగడం వంటి అలవాట్లతో దాని ప్రయోజనాలు తగ్గిపోతాయి. సబూరుగా, శాస్త్రీయంగా ఆచరించాలి. అయితే ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదం ఉందా లేదా అనేది వ్యక్తిగత జీర్ణవ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. మీకు సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉంటే, ఆపిల్ తిన్న వెంటనే నీరు తాగడం మానుకోవడం మంచిది. ఒకవేళ మీకు ఎలాంటి సమస్యలు లేకపోతే, కొద్దిగా నీరు తాగడంలో ఎలాంటి అభ్యంతరం లేదు. ఏది ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లయితే, వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# చికెన్ పాక్స్ / ఆటలమ్మ వచ్చినప్పుడు వేప ఆకులు ఎందుకు ఉపయోగిస్తారో తెలుసా..?

పొంగు అనేది సాధారణంగా మనం అమ్మోరు లేదా చికెన్‌పాక్స్ అని పిలిచే వ్యాధి. ఇది వేరిసెల్లా జోస్టర్ అనే వైరస్ వల్ల వస్తుంది. ఇది చాలా అంటువ్యాధి మరియు ముఖ్యంగా పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. పొంగు యొక్క ముఖ్య లక్షణాలు శరీరంపై చిన్న, ఎర్రటి మచ్చలు మొదలవుతాయి. ఇవి క్రమంగా నీటి బొబ్బలుగా మారుతాయి. ఈ బొబ్బలు చాలా దురద కలిగిస్తాయి. తేలికపాటి నుండి మోస్తరు జ్వరం ఉండవచ్చు. శరీరం బలహీనంగా మరియు నీరసంగా అనిపించవచ్చు. కొందరికి తలనొప్పి కూడా ఉండవచ్చు.ఆహారం తీసుకోవాలని అనిపించకపోవచ్చు. ! పొంగు (అమ్మోరు) పోసినప్పుడు వేప ఆకులు వేస్తుంటారు. దీని వెనుక చాలా సాంప్రదాయ మరియు శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. సాంప్రదాయ కారణాలు: చాలా మంది అమ్మవారు (శీతలా దేవి లేదా మరియమ్మ) వేప ఆకులను ఇష్టపడుతుందని నమ్ముతారు. అందుకే, వ్యాధి తీవ్రతను తగ్గించడానికి మరియు అమ్మవారిని శాంతింపజేయడానికి వేప ఆకులను ఉపయోగిస్తారు.వేప ఆకులు చల్లదనాన్ని కలిగిస్తాయని నమ్ముతారు. పొంగు వల్ల వచ్చే వేడిని తగ్గించడానికి ఇది సహాయపడుతుందని భావిస్తారు. వేప ఆకులకు క్రిమినాశక (జీనిబితిబవజూబితిఇ) లక్షణాలు ఉన్నాయని నమ్ముతారు. ఇది పరిసరాలను శుద్ధి చేస్తుందని మరియు వ్యాధి వ్యాప్తిని నివారిస్తుందని భావిస్తారు.కొన్ని నమ్మకాల ప్రకారం, వేప ఆకులకు దుష్ట శక్తులను మరియు ప్రతికూల శక్తులను దూరం చేసే శక్తి ఉంది. ఇది రోగిని రక్షిస్తుందని భావిస్తారు. శాస్త్రీయ కారణాలు: వేప ఆకులలో యాంటీమైక్రోబియల్ మరియు యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. పొంగు చికెన్‌పాక్స్ వైరస్ వల్ల వస్తుంది. వేప ఆకుల వల్ల పరిసరాల్లోని వైరస్ వ్యాప్తి కొంతవరకు తగ్గవచ్చు. చర్మపు దురదను తగ్గించడం: వేప ఆకులకు దురదను తగ్గించే గుణాలు ఉన్నాయి. పొంగు వల్ల వచ్చే దురదను తగ్గించడానికి వేప ఆకులను నీటిలో వేసి స్నానం చేయడం లేదా నేరుగా చర్మంపై ఉంచడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వేప ఆకుల్లోని క్రిమినాశక లక్షణాలు చర్మంపై వచ్చే సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడతాయి. పొక్కులు పగిలినప్పుడు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది.వేప ఆకులు గాలిని శుద్ధి చేస్తాయి మరియు కొంతవరకు చల్లగా ఉంచుతాయి. ఇది రోగికి సౌకర్యంగా ఉంటుంది. డీటెయిల్డ్ రిపోర్ట్" ఎలా ఉపయోగిస్తారు: రోగి పడుకునే మంచంపై వేప ఆకులను పరుస్తారు.వేప ఆకులు వేసిన నీటితో స్నానం చేస్తారు.ఇంటి గుమ్మం వద్ద వేప ఆకులను కట్టి ఉంచుతారు.గాలిలో వేలాడదీయడం: వేప కొమ్మలను గాలిలో వేలాడదీస్తారు.ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, వేప ఆకులు కొంతవరకు ఉపశమనం కలిగించినప్పటికీ, పొంగుకు సరైన వైద్య చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. వేప ఆకులు కేవలం ఇంటి వైద్యంగా మాత్రమే ఉపయోగపడతాయి. పొంగు సాధారణంగా కొన్ని వారాల్లో తగ్గిపోతుంది, కానీ సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మరియు వారు సూచించిన విధంగా నడుచుకోవడం చాలా ముఖ్యం.



# బాదం తింటే మంచిదే... కానీ వీటితో కలిపి తింటేనే ప్రమాదం!



బాదం పప్పులు... ఆరోగ్యానికి మారుపేరు! వీటిని ప్రతిరోజు గుప్పెడు తింటే చాలు, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్... ఇలా పోషకాల గని ఈ బాదం. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. కానీ, ఎంత ఆరోగ్యకరమైన ఆహారమైనా, కొన్నిసార్లు సరైన పద్ధతిలో తీసుకోకపోతే అది విషంగా మారుతుంది. అలాగే, బాదం పప్పులను వాటి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. బాదం తినేటప్పుడు కొన్ని ఆహారాలను కూడా సమయపూర్వకంగా దూరంగా పెట్టాలి. లేదంటే, మంచి అనుకున్న బాదం కూడా మన ఆరోగ్యానికి మింగుడుకాని ముద్దవుతుంది. అలాంటి ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. అధిక ప్రొటీన్ ఆహారాలు బాదంలో ఇప్పటికే పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది. బాదం తినే సమయంలో ఎగ్, మాంసం, పన్నీర్ వంటి అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలు ఒకేసారి తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. పెరుగుతో కలిపి తినటం పెరుగులోనూ బాదంలోనూ రెండు విభిన్న రకాల ప్రొబయాటిక్స్, పోషకాలు ఉంటాయి. వీటిని కలిపి తింటే కొంతమందికి అలర్జీ, జీర్ణ సమస్యలు, అసిడిటీ రావచ్చు. పైగా, ఇది శరీర ఉష్ణోగ్రతను అసమతుల్యం చేస్తుంది. ఉప్పు గల ఫుడ్స్ బాదం తినేటప్పుడు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను – చిప్స్, పాకెటెడ్ ఫుడ్స్, పాప్కార్న్ – తినకూడదు. బాదం లో కూడా కొంతమేర సోడియం ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా రోస్టెడ్, సాల్టెడ్ బాదం అయితే. ఇది బీపీ సమస్యలు కలిగించవచ్చు కడుపున బాదం తినడం ఖాళీ కడుపున బాదం తినటం వల్ల కొంతమందికి గ్యాస్ట్రిక్, అసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బాదం కొవ్వు పదార్థాల వల్ల కడుపులో గోరువెచ్చదనం పెరగవచ్చు. కావున కొంచెం తినిపిన తర్వాత తీసుకోవడం మంచిది. ఆమ్లత కలిగించే ఆహారాలు టమోటా, సిట్రస్ ఫలాలు (నిమ్మ, కిన్మం), పెరుగు వంటి ఆహారాలు బాదం తిన్న తర్వాత తీసుకుంటే అసిడిటీ పెరగొచ్చు. ఇది శరీరంలో జీర్ణ క్రియలపై ప్రభావం చూపుతుంది. చాక్లెట్ లేదా కాఫీ బాదం తిన్న తర్వాత మళ్లీ చాక్లెట్ లేదా అధిక కాఫీ తీసుకుంటే, ఇది నిద్రలేమి, గుండె వేగం పెరగడం వంటి సమస్యలు కలిగించవచ్చు. ఇవి రెండు కూడ ఉత్సాహ వర్ధకాలు కావడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. బాదం పప్పులు ఎప్పుడు తినాలి. బాదం పప్పులను తినడానికి సరైన మార్గం ఏమిటంటే, వాటిని నానబెట్టి తినడం. రాత్రిపూట బాదం పప్పులనుని సరైన రీతిలో తీసుకోవడం చాలా ముఖ్యం. నీటిలో నానబెట్టి, ఉదయం వాటి తొక్క తీసి తినడం చాలా మంచిది. నానబెట్టిన బాదం పప్పులు జీర్ణం అవుతాయి.కొన్ని ఆహారాలతో బాదం పప్పులను కలిపి తినడం వల్ల పోషకాల శోషణ తగ్గుతుంది . బాదం పప్పులను ఉదయం ఆరోగ్యకరమైన చిరుతిండిగా తీసుకోవడం ఉత్తమం. ఉదయం ఖాళీ కడుపుతో లేదా భోజనం మధ్యలో స్నాక్ గా తినవచ్చు. బాదం నిజంగా ఒక సూపర్ ఫుడ్. కానీ దాన్ని ఏ విధంగా, ఎప్పుడూ, ఎటువంటి ఆహారాలతో పాటు తీసుకుంటున్నామనేది కూడా అత్యంత కీలకం. మీరు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, సరైన సమయానికి, సరైన పద్ధతిలో బాదం తీసుకోండి. పై చెప్పిన ఆహారాలను ఒకేసారి మిక్స్ చేయడం వల్ల ఆరోగ్యాన్ని నష్టపోవచ్చు. చిన్న అలవాట్లు, పెద్ద సమస్యల్ని దూరం చేస్తాయి. మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, వీటిని తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# ఈ ఆరోగ్య సమస్యలు ఉంటే పుచ్చకాయ తినొద్దు.. ఒకవేళ తిన్నారో డేంజరే!

వేసవి వచ్చిందంటే చాలు పుచ్చకాయ గుర్తుకువస్తుంది. ఎర్రగా, తియ్యగా ఉండే ఈ పుచ్చకాయను తినడం అందరికి చాలా ఇష్టం. వేసవి తాపాన్ని తగ్గించడంలో పుచ్చకాయకు మించిన పండు మరొకటి లేదు. అందుకే చాలామంది వేసవిలో పుచ్చకాయను ఇష్టంగా తింటారు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొంతమంది పుచ్చకాయను తినకూడదు. ఎందుకంటే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పుచ్చకాయ మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండాలి? కిడ్నీ సమస్యలు ఉన్నవారు కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం ఉత్తమం. ముఖ్యంగా డయాలసిస్ చేయించుకుంటున్నవారు లేదా కిడ్నీలు సరిగా పనిచేయని వారు పుచ్చకాయ తినకూ డదు. ఎందుకంటే పుచ్చకాయలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తుల్లో కిడ్నీలు పొటాషియంను సమతుల్యం చేస్తాయి. కానీ కిడ్నీ సమస్యలు ఉన్నవారిలో అధిక పొటాషియం రక్తంలో పేరుకుపోతుంది. దీనివల్ల హైపర్‌కలేమియా అనే పరిస్థితి వస్తుంది. ఇది గుండె లయను దెబ్బతీస్తుంది , ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయ తినే ముందు



వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారు: పుచ్చకాయలో సహజ చక్కెరలు ఉంటాయి. మధుమేహం ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినాలి లేదా పూర్తిగా మానుకోవాలి. పుచ్చకాయ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. మధుమేహం నియంత్రణలో లేనివారు పుచ్చకాయ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి సమస్యలు వస్తాయి. ఒకవేళ తినాలనుకుంటే, చిన్న ముక్క మాత్రమే తినాలి. ఇతర ఆహారాలతో కలిపి తినడం వల్ల చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. మీ ఆహార ప్రణాళికలో పుచ్చకాయను చేర్చుకునే ముందు మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం. జీర్ణ సమస్యలు ఉన్నవారు: కొంతమందికి పుచ్చకాయ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ప్రకోప ప్రేగు సిండ్రోమ్ ఈూఆఓంఖ సెన్సిటివిటీ ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండాలి. పుచ్చకాయలో ఫ్రక్టోజ్ అనే చక్కెర ఉంటుంది. ఇది కొంతమందికి జీర్ణం కావడం కష్టం. అలాగే పుచ్చకాయలో ఉండే కొన్ని సమ్మేళనాలు కూడా జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. మీకు తరచుగా జీర్ణ సమస్యలు ఉంటే, పుచ్చకాయను తినడం మానేసి చూడండి, మీ సమస్యలు తగ్గుముఖం పడితే, పుచ్చకాయ మీకు పడటం లేదని అర్థం చేసుకోవచ్చు. అలెర్జీలు ఉన్నవారు: "రోగ నిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తినండి!" పుచ్చకాయ అలెర్జీలు చాలా అరుదు. కానీ కొంతమందికి పుచ్చకాయ తిన్న తర్వాత అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మీకు ఇతర పండ్లకు అలెర్జీలు ఉంటే, పుచ్చకాయ తినే ముందు జాగ్రత్తగా ఉండటం మంచిది. గుండె సమస్యలు ఉన్నవారు: గుండె సమస్యలు ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినాలి. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల రక్త పరిమాణం పెరుగుతుంది. ఇది గుండెపై ఒత్తిడిని పెంచుతుంది. ముఖ్యంగా గుండె బలహీనంగా ఉన్నవారు లేదా గుండె వైఫల్యం ఉన్నవారు పుచ్చకాయను ఎక్కువగా తినకూడదు. మీ గుండె సమస్య తీవ్రతను బట్టి పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది మీ వైద్యుడు నిర్ణయిస్తారు. ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పుచ్చకాయకు దూరంగా ఉండటం లేదా మితంగా తినడం మంచిది. అయితే, ప్రతి ఒక్కరి శరీరం ఒక్కోలా ఉంటుంది. ఒకరికి సమస్య కలిగించిన ఆహారం మరొకరికి సమస్య కలిగించకపోవచ్చు. కాబట్టి, మీకు నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే, పుచ్చకాయ తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం. వారు మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది సరైన సలహా ఇవ్వగలరు.



# సినిమా



## 'రైడ్' కారణంగా నానికి మళ్లీ నిరాశ తప్పదా?

సౌత్ హీరోలు ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా మార్కెట్‌పై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. స్టార్ హీరోలు మాత్రమే కాకుండా చిన్న హీరోలు, మీడియం రేంజ్ సినిమాలు సైతం నార్త్ ఇండియాలో మంచి వసూళ్లు దక్కించుకున్న సందర్భాలు ఉన్నాయి. అందుకే నాని సైతం నార్త్ ఇండియాలో తనకు మార్కెట్ క్రియేట్ చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. శ్యామ్ సింగరాయ్ సినిమాను నార్త్ లో భారీ ఎత్తున విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల అది సాధ్యం కాలేదు. దసరా సినిమాను అక్కడ విడుదల చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. ఆ సినిమా కాన్సెప్ట్ నార్త్ ఇండియాకు సెట్ కాక పోవడంతో అక్కడి జనాలు పెద్దగా పట్టించుకోలేదు. హాయ్ నాన్న సినిమా సైతం హిందీలో విడుదల ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. తెలుగులో వరుస సినిమాలు చేస్తున్న నాని సూపర్ హిట్స్ అందుకుంటున్నాడు. కానీ నార్త్ ఇండియాలో మాత్రం ఇప్పటి వరకు ఈయన మినిమం వసూళ్లు సాధించలేక పోతున్నారు. ప్రస్తుతం 'హిట్ 3' సినిమాను నాని చేస్తున్నాడు. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న హిట్ 3 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటి వరకు వచ్చిన హిట్ ప్రాంచైజీలోని రెండు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఈసారి నాని హీరోగా నటించడంతో పాటు, దేశ సరిహద్దు లో జరిగే కథతో సినిమా రూపొందబోతున్న నేపథ్యంలో అంచనాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. హిట్ 3 సినిమా విషయంలో తెలుగు ప్రేక్షకుల్లో ఎలాంటి అనుమానాలు లేవు. ఫిల్మ్ మేకర్స్ చేస్తున్న ప్రచారం నేపథ్యంలో అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. కేజీఎఫ్ తర్వాత శ్రీనిధి శెట్టి తెలుగులో చాలా ఆఫర్లు వచ్చినప్పటికీ ఈ సినిమాకు ఓకే చెప్పింది. నానితో కలిసి ఆమె హిట్ 3 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కేజీఎఫ్ కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో శ్రీనిధి శెట్టికి మంచి గుర్తింపు దక్కింది. అందుకే ఈ సినిమాలో ఆమె నటించడం కచ్చితంగా పాన్ ఇండియా రేంజ్‌లో హిట్ 3 కి మంచి బజ్ క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయంటూ సినీ వర్గాల వారు, పాన్ ఇండియా సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాని ఈ సారి బాలీవుడ్ మార్కెట్‌లో 'హిట్ 3' తో హిట్ కొట్టాలని బలంగా కోరుకుంటున్నాడు. కానీ ఆయనకు పోటీగా అజయ్ దేవగన్ హీరోగా వాణి కపూర్ హీరోయిన్‌గా రితేష్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటించిన 'రైడ్ 2' సినిమా రాబోతుంది. రైడ్ సూపర్ హిట్ అయిన నేపథ్యంలో రైడ్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. హిట్ 3 విడుదల కాబోతున్న మే 1న అజయ్ దేవగన్ హిట్ మూవీ సీక్వెల్ 'రైడ్ 2' సినిమా రాబోతుంది. బాలీవుడ్ మార్కెట్ ఈమధ్య కాలంలో చాలా డల్‌గా ఉంది. అయినా కూడా ఈ సినిమాపై మాత్రం అంచనాలు భారీగా ఉన్నాయి. రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వంలో రూపొందిన రైడ్ 2 సినిమా కచ్చితంగా బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మినిమం ఆడే అవకాశాలు ఉన్నాయి. హిట్ 3 సినిమా సూపర్ హిట్ అయినా రైడ్ 2 మినిమం పాజిటివ్ టాక్ దక్కించుకున్నా అజయ్ దేవగన్ సినిమాకు జనాలు ఎక్కువ వెళ్లే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అంటున్నారు. హిందీలో అజయ్ దేవగన్ రైడ్ 2 సినిమా పోటీగా ఉంటే, తమిళనాట హిట్ 3 కి సూర్య హీరోగా నటిస్తున్న 'రెట్రో' సినిమా పోటీగా విడుదల కాబోతుంది. పాన్ ఇండియా మార్కెట్ అంటే తమిళ్, హిందీ భాషల్లో అత్యధిక వసూళ్లు రావాల్సి ఉంది. కానీ ఆ రెండు భాషల్లోనూ పెద్ద సినిమాలు విడుదల కాబోతున్న నేపథ్యంలో హిట్ 3 కి పాన్ ఇండియా సక్సెస్ కష్టమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నాని ఈ కష్టంను ఎలా అధిగమిస్తాడు అనేది చూడాలి






## హిట్ మూవీ 4వ పార్ట్‌లో హీరో 4 పాత్రలు?

బాలీవుడ్ సూపర్ హిట్ ప్రాంచైజీ 'క్రిష్' నుంచి ఇప్పటి వరకు మూడు పార్ట్‌లు వచ్చిన విషయం తెల్సిందే. చివరగా క్రిష్ 3 చిత్రం 2013లో వచ్చిన విషయం తెల్సిందే. కరోనాకి ముందు నాల్గవ పార్ట్ గురించి ప్రచారం జరిగింది. కానీ కరోనా కారణంగా ఆలస్యం అయింది. దాదాపు నాలుగు ఏళ్ల తర్వాత మరోసారి క్రిష్ ప్రాంచైజీ మూవీ గురించి వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో క్రిష్ 4 గురించి బాలీవుడ్ వర్గాల్లో ఆసక్తికర పుకార్లు షికార్లు చేస్తున్నాయి. క్రిష్ 3తో పాటు మొదటి రెండు పార్ట్‌లకు రాకేష్ రోషన్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. కానీ క్రిష్ 4 కి మాత్రం హృతిక్ రోషన్ దర్శకత్వం వహించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. నీల్ విధ్వంసంలోకి ఎన్టీఆర్.. గెట్ రెడీ! 'క్రిష్ 4' ఐడియా రాకేష్ రోషన్‌దే అని, కానీ దర్శకత్వ బాధ్యతలు మాత్రం హృతిక్ రోషన్ చూసుకుంటాడని తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించేందుకు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడీ అవుతోంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం 'వార్ 2' పనిలో బిజీగా ఉన్నాడు. ఆ సినిమా పూర్తి చేసిన తర్వాత మరే సినిమాకు కమిట్ కాకుండా క్రిష్ 4ను మొదలు పెట్టాలని భావిస్తున్నాడట. దాదాపు రెండున్నర ఏళ్ల పాటు క్రిష్ 4 సినిమాకు సమయం పట్టే అవకాశం ఉందని అంటున్నారు. సూపర్ హీరో కాన్సెప్ట్‌ను కొనసాగిస్తూ హృతిక్ రోషన్ క్రిష్ పాత్రను పోషించబోతున్నాడు. హీరో పాత్రలోనే కాకుండా మరో రెండు పాత్రల్లోనూ హృతిక్ రోషన్ కనిపించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమాలో హృతిక్ రోషన్ మూడు పాత్రల్లో కనిపించబోతున్నాడు. మూడు పాత్రల్లో ఒకటి అత్యంత పవర్ ఫుల్ విలన్ రోల్ కూడా ఉండబోతుందట. ఒక పాత్రలో 18 ఏళ్ల కుర్రాడిగా హృతిక్ రోషన్ కనిపిస్తాడని అంటున్నారు. మూడు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్న హృతిక్ నాల్గవ పాత్ర దర్శకుడిగా చేయబోతున్నాడు. సాధారణంగా హీరోగా నటించే వారు దర్శకత్వం చేయాలంటే రిస్క్‌తో కూడుకున్న పని. అలాంటిది హృతిక్ రోషన్ ఏకంగా మూడు పాత్రల్లో నటిస్తూ దర్శకత్వం సైతం వహించబోతున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షించబోతున్నాడు.ఇండియాలోనే కాకుండా క్రిష్ ప్రాంచైజీకి విదేశాల్లోనూ మంచి గుర్తింపు ఉంది. క్రిష్ మాస్కులు అమెరికాలోనూ బాగా ఫేమస్ అనే విషయం తెల్సిందే. క్రిష్ 4ను ఇప్పుడు సూపర్ హీరో కాన్సెప్ట్‌తో, మంచి కథ, కథనంతో తీసుకు వస్తే కచ్చితంగా రూ.2500 కోట్ల వసూళ్లు నమోదు చేయడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. క్రిష్ 4 తో పాటు మరో పార్ట్‌ను వెంటనే మొదలు పెట్టే విధంగా హృతిక్ రోషన్ ప్లాన్ చేస్తున్నాడు. క్రిష్ 4, క్రిష్ 5 ఒకే కథతో కొనసాగుతాయని, రెండు పార్ట్‌లుగా వస్తాయనే పుకార్లు సైతం షికార్లు చేస్తున్నాయి. మొత్తానికి సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ముందు ముందు క్రిష్ గురించి మరిన్ని విశేషాలు తెలిసే అవకాశాలు ఉన్నాయి.



## అఖిల్ తో అక్కినేని తరానికి మాస్


అక్కినేని ఫ్యామిలీ అంటే క్లాస్ ఇమేజ్ ఇమేజ్ తప్ప మాస్ ఇమేజ్ అన్నది తొలి నుంచి లేదు. ఏఎన్నార్, నాగార్జున, నాగచైతన్య, సుమంత్ అంతా క్లాస్ ఇమేజ్ తో ప్రేక్షకులకు దగ్గరయ్యారు తప్ప! మాస్ లో మాత్రం అక్కినేని ప్రభావం అంతగా లేదన్నది కాదనలేని వాస్తవం. నాగార్జున, నాగచైతన్య కొన్ని చిత్రాలతో ప్రయత్నించినప్పటికీ అది పరిపూర్ణం కాలేదు. అక్కినేని వారసుల క్లాస్ చిత్రాలకు వచ్చిన రెస్పాన్స్ మాస్ చిత్రాలకు రాలేదు.అలా అక్కినేని కుటుంబంపై మాస్ ఇంపాక్ట్ అన్నది పెద్దగా ప్రభావం చూపలేదు. మాస్ స్టార్ గా ఏ హీరో కూడా హైలైట్ అవ్వలేదు. దీంతో అక్కినేని ఫ్యామిలీ మాస్ ఇమేజ్ ఆశలన్నీ ఇప్పుడు అఖిల్ పైనే ఉన్నాయి. అఖిల్ ఇండస్ట్రీకి వచ్చి తొమ్మిదేళ్లవుతుంది. పరిశ్రమకి వచ్చిన కొత్తలోనే అఖిల్ కటౌట్..వాయిస్ లో బేస్ చూసి మాస్ ఇమేజ్ తద్యమనుకున్నారంతా. కానీ ఇప్పటి వరకూ మాస్ చిత్రాలు చేయలేదు. అక్కినేని ఫ్యామిలీకి కలిసొచ్చిన క్లాస్ అండ్ లవ్ స్టోరీల్లోనే నటించాడు. 'ఏజెంట్' తో కాస్త డిఫరెంట్ అటెంప్ట్ చేసాడు కానీ కలిసి రాలేదు. అయితే 'లెనిన్' తో అసలైన మాస్ ని పరిచయం చేస్తున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన 'లెనిన్' మాస్ గ్లింప్స్ తో అదరగొడుతున్నాడు. సీమ బ్యాక్ డ్రాప్ ...యాస్ లో అఖిల్ డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. మాస్ లుక్ లో ఒదిగిపోయాడు. మాస్ డైలాగులు సెట్ అయ్యాయి. వాయిస్ లో బేస్




అంతే పర్ఫెక్ట్ గా సింక్ అయింది. జస్ట్ గ్లింప్స్ తోనే అఖిల్ పై పాజిటివ్ ఇంప్రెషన్ పడింది. దీంతో అక్కినేని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో అఖిల్ మాస్ స్టార్ అవుతాడంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అక్కినేని ఫ్యామిలీ కూడా అంతే కాన్ఫిడెంట్ గా ఉంది. 'లెనిన్' డిఫరెంట్ జానర్లో తెరకెక్కుతోన్న మాస్ చిత్రమిది. ఈ సినిమా హిట్ అయి అకిల్ మాస్ కి కనెక్ట్ అయితే తిరుగుండదు. అక్కినేని ఫ్యామిలీ చిరకాల కల నెరవేరినట్లే.

## అల్లు అర్జున్ – అట్లీ మూవీకి 21 ఏళ్ల కుర్రాడు మ్యూజిక్!

'పుష్ప 2'తో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ మూవీ తరువాత మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల్ని సర్ప్రైజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. 'పుష్ప2'తో రికార్డుల్ని బ్రేక్ చేయడమే కాకుండా హీరోగా తన మార్కెట్ స్థాయిని పెంచుకున్న బన్నీ దీని తరువాత అంతకు మించిన సినిమాతో ఊహించని కథతో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేశాడు. ఇందు కోసం తమిళ డైరెక్టర్ అట్లీని ఎంచుకుని అందరికి షాక్ ఇచ్చాడు. సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ అత్యంత భారీ స్థాయిలో నిర్మించనున్నారు.బన్నీ 22వ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ మూవీకి సంబంధించిన అధికారిక అప్‌డేట్‌ని మేకర్స్ ఏప్రిల్ 8, అల్లు అర్జున్ పుట్టిరోజు సందర్భంగా ప్రకటించడం తెలిసిందే.






దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ స్థాయిలో ఈ ప్రాజెక్ట్ ని తెరపైకి తీసుకురాబోతున్నారు. పాపులర్ హాలీవుడ్ మూవీస్ అవతార్, ఐరన్‌మ్యాన్, అవెంజర్స్ వంటి క్రేజీ సినిమాలకు గ్రాఫిక్స్ అందించిన టెక్నీషియన్స్ ఈ సినిమాకు పని చేయబోతున్నారు.హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో రూపొందనున్న ఈ మూవీలో బన్నీ రెండు విభిన్నమైన పాత్రలో సూపర్‌మెన్ తరహా క్యారెక్టర్‌లో కనిపించనున్నాడట. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే హాట్ టాపిక్‌గా మారిన ఈ ప్రాజెక్ట్ కు మరో యంగ్ సెన్సేషన్ తోడయ్యాడు. భారీ స్థాయిలో తెరపైకిరానున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు 21 ఏళ్ల అభ్యంకర్ సంగీతం అందించబోతున్నాడు. సూర్య హీరోగా ఆయన 45వ సినిమాని ఆర్.జె.బాలీజీ రూపొందిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ముందు ఏ.ఆర్.రెహమాన్‌ని మ్యూజిక్ డైరెక్టర్‌గా అనుకున్నారు. అయితే ఫైనల్‌గా ఆ ఛాన్స్‌ని 21 ఏళ్ల యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ దక్కించుకుని అందరిని ఆశ్చర్యపరిచాడు. ప్రముఖ సింగర్స్ టిప్పు, హరిణిల ముద్దుల తనయుడైన అభ్యంకర్ 'కచ్చి సేరా, ఆసాకూడా వంటి ప్రైవేట్ సాంగ్స్‌తో సంచలనం సృష్టించి అందరి దృష్టిని ఆకర్షించాడు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**